# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 25, మార్చి 2024 | 16 పేజీలు




# మోదుగు పూలల... వసంత హేళ



-వేడుకలకు సిద్ధమైన చిన్న..పెద్దా..

నేడు హోలీ

**ప్రభాతవార్త-పరకాల:**
పరకాల డివిజన్‌లో పలుచోట్ల ముగిసిన కాముని దహనం రంగుల పండుగ రానే వచ్చింది. శిశిరను సాగనంపుతూ వసంతానికి ఆహ్వానించే సందర్భంలో వచ్చే హోలీ

వివరాలు 2 లో..

# మాకేదీ.. గుర్తింపు..?



- కాంగ్రెస్‌లో నామినేటేడ్ చిచ్చు..
- పలువురు సీనియర్ నేతలకు దక్కని అవకాశం
- పదేళ్ల పాటు పార్టీ కోసం కష్టపడ్డాం..
- కిందిస్థాయి నాయకత్వాన్ని ప్రోత్సహించాలంటున్న కాంగ్రెస్ శ్రేణులు
- మంత్రులకు, ఎమ్మెల్యేలకు తెలియకుండా ఎలా కేటాయిస్తారని అలక..
- తమను ఓడించడానికి ప్రయత్నించిన 'జంగా'కి ఎలా ఇస్తారని నాయిని ఆగ్రహం
- పునరాలోచించాలని హెచ్చరికలు..
- హస్తంలో చిచ్చురాజేసిన పదవుల పంపిణీ
- లోక్‌సభ ఎన్నికల్లో నష్టం జరిగే అవకాశం !

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :**
పదేళ్ల పాటు కేసులకు భయపడకుండా పార్టీని కాపాడుకున్న తమకు గుర్తింపు దక్కడం లేదని కిందిస్థాయి కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు ఏమాత్రం గుర్తింపు దక్కకుండా కొందరు ప్యారాచూట్ నాయకులతో పాటు స్థానిక నేతలు అడ్డుపడుతున్నారని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వాపోతున్నారు. కొందరు నాయకులు ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని ఏమాత్రం ప్రోత్సహించకుండా అంతా తామే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరుసగా పదేళ్ల పాటు అధికారం లేకున్నా..బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంత అణగదొక్కినా.. కేసులు పెట్టి వేధింపులకు గురిచేసినా.. ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికి పార్టీని అధికారంలోకి తేవాలనే లక్ష్యంతో ముందుకు సాగామని కార్యకర్తలు చెబుతున్నారు. పార్టీకి కోసం ఇంతకష్టపడిని తమకు గుర్తింపు ఇవ్వకుండా ఇష్టం వచ్చినట్లు నామినేటేడ్ పోస్టులు భర్తీ చేయడం ఎంత వరకు సబబమని వారు ప్రశ్నిస్తున్నారు. ఇలా వ్యవహరిస్తే పార్టీ దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నారు.

**అసంతృప్తి జ్వాలలు..**
ఇటీవల తమ నేతకు నామినేటేడ్ పోస్ట్ ఎందుకు ఇవ్వలేదని హనుమకొండ గ్రంథాలయ మాజీ చైర్మన్ అజీజ్‌ఖాన్ అనుచరులు ప్రెస్‌మీట్ పెట్టి ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం. ఉమ్మడి జిల్లాలో మొట్టమొదటగా బీఆర్ఎస్‌ను వీడి ప్రతిష్టాత్మకమైన హనుమకొండ గ్రంథాలయ చైర్మన్ పదవికి రాజీనామా చేయడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేల గెలుపులో ముఖ్య భూమిక పోషించారని.. అతడిని విస్మరించడం తగదని అధి ష్టానం

వివరాలు 2 లో..

16లో...



-ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు



- -అధికారంలోకి వచ్చాక రైతులకు మొండిచేయి..!!
- -రాష్ట్రంలో 180మంది రైతులు చనిపోయినా ఓదార్చలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం
- - సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రులకు రైతులను ఓదార్చే ఓపికలేదు

# ఎన్నికలకు ముందు అరచేతిలో వైకుంఠం..!

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ఎన్నికల సమయంలో అరచేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మాత్రం రైతులకు మొండిచేయి చూపిస్తుందని ఎమ్మెల్యే హరీష్‌రావు దుయ్యబట్టారు. ఆదివారం ఎమ్మెల్యేలు హరీష్‌రావు, కడియంశ్రీహరి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్, మాజీ ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్‌రెడ్డి జనగామ జిల్లా దేవరుప్పుల మండలం ధరావత్ తండాలో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో రైతులకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 20లక్షల ఎకరాలకు పైగా పంటపొలాలు ఎండిపోయాయని, దీంతో రాష్ట్రంలో 180మంది రైతులు చనిపోయినా వారిని


# ఆరంభంలోనే భగభగలు

- -రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- -నిర్మానుష్యంగా మారుతున్న రహదారులు
- -బయటకు వెళ్లలేని పరిస్థితి

వివరాలు 16 లో..



**ప్రభాతవార్త-పరకాల:**
వేసవి కాలం ఆరంభంలోనే భానుడు ప్రజలపై తన ప్రతాపాన్ని చూపుతుండడంతో ప్రజలు బయటకు



# ఆరూరి'కే... కమలం టికెట్

- వరంగల్ బిజెపి, బీఆర్ఎస్ అభ్యర్థులపై స్పష్టత
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వంపై ఉత్కంఠ

2లో

**ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్ :**
అందరూ ఊహించినట్లుగానే ఇటీవల బిఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పి కమలదళంలో చేరిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు వరంగల్ ఎంపి టికేట్ దక్కింది.. వరంగల్ లోక్‌సభ స్థానంలో బిఆర్ఎస్ అభ్యర్థిగా కడియం కావ్య బిజెపి అభ్యర్థిగా...

# మాకేదీ గుర్తింపు ?

మొదటి పేజి తరువాయి :

పునరాలోచించాలని హెచ్చరికలు కూడా జారీ చేశారు.

**మంత్రుల అసంతృప్తి..**



నామినేటేడ్ పదువులు కాంగ్రెస్ పార్టీలో చిచ్చు రాజేశాయి. నామినేటేడ్ పోస్టుల భర్తీపై ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పలువురు సీనియర్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన నేతలకు పదవులు కట్టబెట్టే విషయంలో కనీసం మంత్రులు, ఎమ్మెల్యేలను సంప్రదించలేదని వారు అసంతృప్తిలో ఉన్నారని తెలిసింది. ఈ విషయంలో జిల్లాకు చెందిన మంత్రులు తమ సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. అలాగే పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సైతం తీవ్ర



ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిసింది. తనను ఓడించాలని చూసిన జంగా రాఘవరెడ్డికి ఎలా కార్పోరేషన్ పోస్ట్ ఇస్తారని అధిష్టానాన్ని ప్రశ్నించినట్లు తెలిసింది. వచ్చే ఎన్నికల్లో అతడితోనే పనిచేయించుకొండని హెచ్చరించారని సమాచారం.

**తలనొప్పిగా పదవుల పంపిణీ**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నామినేటేడ్ పదవులు ఆశించిన నేతలు మరోసారి పునరాలోచించాలని అధిష్టానాన్ని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మాజీ మావోయిస్టు గాజర్ల అశోక్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, శనిగపురం ఇందిర, పాలకుర్తి కాంగ్రెస్ నేత ఝాన్సిరెడ్డి, సీనియర్ నాయకులుబొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ, నమిండ్ల శ్రీనివాస్, కె.రవళిరెడ్డి, మీసాల ప్రకాశ్, నల్లగొండ రమేష్, పైడాకుల అశోక్‌లకు నామినేటేడ్ పదవులు వస్తాయని క్యాడర్ భావించినప్పటికీ నిరాశే మిగింది. పార్టీలో జెండాలు మోసి.. కష్టకాలంలో అండగా నిలిచిన వారిని కాదని ఇతరులకు ఇవ్వడంపై సొంత పార్టీలోనే అసంతృప్తి వ్యక్తం అవుతుంది. పార్లమెంట్ ఎన్నికల వేళ పదువుల పంపిణీ కాంగ్రెస్ పార్టీకి పెద్ద తలనొప్పిగా మారింది,

# దుర్గా వైన్స్‌లో చోరీ

తుర్కపల్లి ప్రభాతవార్త:




తుర్కపల్లి మండల కేంద్రంలో శనివారం అర్ధరాత్రి దుర్గా వైన్స్‌లో చోరీ జరిగింది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని దుర్గా వైన్స్‌లో అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు వైన్స్ షెటర్ తాళాలు పగలగొట్టి పైకి లేపి వైన్స్‌లోకి చొరబడి దొంగతనానికి పాల్పడ్డారు. సుమారు రూ.2,50,000 నగదును దొంగలించినట్లు, సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తక్యుద్దీన్ తెలిపారు.

# చైతన్య గ్రామర్ స్కూల్‌లో ఘనంగా 17వ వార్షికోత్సవ వేడుకలు

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:




పోచంపల్లి మండలం జిబ్లక్ పల్లి గ్రామంలోని చైతన్య గ్రామర్ స్కూల్‌లో శనివారం 17వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగబోయిన సత్యనారాయణ, ట్రస్మా పోచంపల్లి మండల అధ్యక్షులు వంగూరి పాండు విచ్చేసారు. పాఠశాల ప్రిన్సిపాల్ పంతంగి భాస్కరాచారి మాట్లాడుతూ.. పిల్లలు మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. తదుపరి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి శ్రవణ్ కుమార్, ఉపాధ్యాయనిలు ప్రియాంక, రుక్మిణి, కళ్యాణి, పద్మ, సుజాత, సరిత, వనిత, మనీష, లావణ్య పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థ బాగు కొరకు నూతన ప్రభుత్వం దృష్టి సారించాలి

## -ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నల్లగొండ అర్బన్, మార్చి 24, ప్రభాతవార్త:-

విద్యావ్యవస్థ బాగు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సాధించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం టీఎస్ యే.టి.ఎఫ్ జిల్లా కార్యాలయంలో యుటిఎఫ్ వ్యవస్థాపకులు అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభ సందర్భంగా ఉపాధ్యాయ ఉద్యమం-నేటి సవాళ్ళు అనే అంశంపై నిర్వహించిన సదస్సులో శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ 10 సంవత్సరాల కాలంలో పాఠశాల విద్య పూర్తిగా నిర్లక్ష్యానికి గురికాబడిందని, పాఠశాల విద్యలో ప్రమాణాలు తగ్గిపోయాయని ఆరోపించారు. నూతన ప్రభుత్వం విద్యాశాఖ పై దృష్టి కేంద్రీకరించి, మెరుగైన విద్య కొరకు విద్యాశాఖను పున: సమీక్షించాలని కోరారు. అమరజీవి అప్పారి వెంకటస్వామి లాంటి నాయకులు నిస్వార్ధమైన సేవలు అందించడం వలనే నేడు ఉపాధ్యాయులు మెరుగైన వసతులు అనుభవిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నూతన విద్యా విధాన పత్రం విద్యను కాషాయీకరించే విధంగా ఉందని తెలిపారు. కవి ఎగ్బాల్, రోమిల్లా థాపర్‌ల రచలను మరియు భగత్‌సింగ్ లాంటి వీరుల చరిత్రను పాఠ పుస్తకాల నుండి తొలగిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు ఎం.రాజశేఖర్ రెడ్డి, జి.నాగమణి, టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర మైనారిటీ గురుకు లాల అధ్యక్షులు జి.రాంబాబు, టిఎస్‌యుటిఎఫ్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశం, ఉపాధ్యక్షులు శ్రీనివాస చారి, అరుణ, కోశాధికారి శేఖర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్ అరుణ. జిల్లా కార్యదర్శులు రామలింగయ్య, శ్రీనివాస్ రెడ్డి, జి.నర్సింహా, రాజు, విజయలక్ష్మి, మధుసూదన్ రెడ్డి, రమాదేవి, నలపరాజు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్నను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే లింగయ్య

నల్లగొండ అర్బన్, మార్చి 24, ప్రభాతవార్త:-

కట్టంగూరు మండలం, ఈదులూరు గ్రామానికి చెందిన బెల్లి వెంకన్న నల్లగొండ పట్టణంలోని ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వెంకన్నను ఆదివారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలు ఈదులూరు గ్రామానికి చెందిన అన్నదమ్ములు బెల్లి వెంకన్న, బెల్లి లింగయ్య తమ పొలం వద్ద గడ్డివాము తగలబడినందున సోదరుడు లింగయ్య వెంకన్నపై అనుమానంతో పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడంతో కట్టంగూరు ఎస్సై విచారణ లేకుండానే అధికార పార్టీ నాయకుల మెప్పుకోసం బెల్లి వెంకన్నను కొట్టారని తెలిపారు. ఇంటికి వచ్చిన వెంకన్న భార్య లింగయ్యతో గొడవ పెట్టుకోవడంతో తిరిగి రెండోసారి కూడా పోలీస్ స్టేషన్‌కి రావాలని తెలుపటంతో మనస్థాపానికి గురైన బెల్లి వెంకన్న తన వద్ద ఉన్న క్రిమిసంహారకమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడని తెలిపారు. ఇది గమనించిన కుటుంబ సభ్యులకు నల్లగొండ పట్టణానికి చెందిన ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి వైదర్యం చేస్తున్నారని తెలుసుకున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వెంటనే నల్లగొండ ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స చేయించుకుంటున్న వెంకన్నను పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం మీడియాతో వారు మాట్లడుతూ ఎటువంటి విచారణ జరపకుండానే అధికార పార్టీ నాయకుల మెప్పుకోసం వెంకన్నను తీవ్రంగా కొట్టి నందున కట్టంగూరు ఎస్సైపై విచారణ జరిపించి అతనిని వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా ఎస్పీ వెంటనే దీనిపై స్పందించి విచారణ జరిపించాలని బెల్లి వెంకన్నకు తగు న్యాయం చేయాలని తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వలిగొండ ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రగతి ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం 2008-2010 బ్యాచ్‌కి చెందిన విద్యార్థులు విద్యనభ్యసించిన పలువురు పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమ ఉన్నత చదువులు, ఉద్యోగ అన్వేషణ, పెళ్లిలు జరిగి ఒకే చోట స్థిరపడ్డారు. అయితే వీరంతా ఆదివారం మండల కేంద్రంలోని శివశక్తి ఫంక్షన్ హాలులో సమావేశం అయ్యారు. ఒకే చోట హాజరై పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తీపి గుర్తులను ఒకరితో మరొకరు పంచుకొని ఆనందంగా గడిపారు. వారు చదువుకున్న నాటి గత స్మృతులను నెమరు వేసుకొని సరదాగా గడిపారు. సభ్యులలో ఎవరికి ఏమన్నా ఏ సమస్య వచ్చిన అందరం కలిసి సమస్యలను పరిష్కరించాలని తీర్మానం చేసుకున్నారు. అనంతరం చదువు నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యాదయ్య సార్, అధ్యాపకులు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్, వెంకటేష్, దేవేంద్ర చారి, రమేష్, జ్యోత్స్న మల్లికార్జున్, రాములు, విద్యార్థులు వంగాల ఉదయ్, నవీన్, మైపాల్, వినోద్, దుర్గ మహేశ్వరి, కె.మమత, జ్యోతి, విజయలక్ష్మి, ఏం.జ్యోతి, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయి

నల్లగొండ అర్బన్, మార్చి 24, ప్రభాతవార్త:-

రంజాన్ పవిత్ర మాసంలో ఇఫ్తార్ విందులు హిందూ, ముస్లింల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాత్రి పట్టణంలోని 30వ వార్డులోని హౌసింగ్ బోర్డు కాలనీ, ఉస్మాన్ పుర వీధి, తులసి నగర్ ముస్లిం సోదరులకు యూత్ కాంగ్రెస్ నల్లగొండ అసెంబ్లీ నియోజవర్గం అధ్యక్షులు షేక్ జహంగీర్ బాబా ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం సోదరులకు ఇఫ్తార్ దావత్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 రోజులపాటు ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేపడతారని, ఉపవాస దీక్ష ముగిసే సమయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసామన్నారు. రాబోయే రంజాన్ ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సలీం, అజమత్, సజ్జద్, సల్మాన్, అజర్, సాజిద్, వాజీద్, రబ్బానీ, వంశీ, సోహైల్, బిలాల్, హలీం, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.




# ఆరూరికే కమలం టికేట్

మొదటి పేజి తరువాయి :

అందరూ ఊహించినట్లు గానే ఇటీవల బిఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పి కమల దళంలో చేరిన వర్ధనన్న పేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కు వరంగల్ ఎంపి టికేట్ దక్కింది.. వరంగల్ లోక్‌సభ స్థానంలోబిఆర్ఎస్ అభ్యర్థిగా కడియం కావ్య బిజెపి అభ్యర్థిగా ఆరూరి రమేష్ అభ్యర్థిత్వం ఖరారు కావడంతో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరూ కానున్నారు అనేది అసక్తికర చర్చనీయాంశమైనది ఏట్టకేలకు వరంగల్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ ఖరారు కావడంతో కమలం శ్రేణులు ఉత్సాహంలో మునిగిపోయారు

# నేడు శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం





నర్సింహులపేట,మార్చి 24, ప్రభాతవార్త

నేడు మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వరస్వామి స్వామివారి కళ్యాణంను అంగరంగ వైభోవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహణ అధికారి కె వేణుగోపాల్ తెలిపారు.కళ్యాణోత్సవంలో బాగంగా భక్తులు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులను కల్పించామని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణ కార్యక్రమాన్ని కన్నులార తిలకంచి విజయవంతం చేయాలని కోరారు.

ఆలయ విశిష్టత,పూర్వచరిత్ర : పురాణగాద ప్రకారం ఒకరోజు సంధ్యాసమయంలో కొంతమంది పశువుల కాపరులు చూస్తుండగా సుమారు 8 ఏండ్ల వయస్సున్న బాలుడు దిగంబరంగా ఇంద్రకీలాద్రీ పర్వతంపైకి పరుగెత్తికెళ్ళి అదృశ్యమయ్యాడు.అంతలోనే కారుచీకట్లు కమ్ముకోవడంతో పశువుల కాపారులు గ్రామానికి వెళ్ళి గ్రామస్థులకు జరిగిన విషయాన్ని తెలిపారు.అదేరోజు రాత్రి గ్రామంలో ఓవిచిత్రం జరిగింది.చిన్నపిల్లలు ఎవ్వరు పాలుతాగకపోవడం,చెట్లు ఊగకుండా ప్రకృతిఅంతా స్థబి ంచడం,నిద్రలో ఉన్నవారు కలువరపాటు,భయందోళన చెంద డం,ప్రజలంతా తాళలేక భూమిని పట్టుకున్నట్లు వేయ్యి ఏనుగులు ఒకే సారి గ్రామంపై పడి నట్లు వింత జరి గిందని పూర్వీకులు చెప్పు న్నారు.ఇంద్రకీలాద్రీ పర్వతంపై నుండి దిగంబర బాలుడు పరి గెత్తిన మార్గంగుండా రబ్బరుబంతుల మా దిరిగా సుమారు 3కిలో మీటర్ల వరకు విస్తరి ంచినట్టుగా విచి్ తగాద ప్రచారంలో ఉంది.ఐతే నాడు వచ్చిన శబ్దాలకు చుట్టుప్రక్కలు ప్రజలు వేలాధిగా అక్కడికి తరలివచ్చి తర్జనభర్జన పడుతున్న సమయంలో వెంకటేశ్వరస్వామి మహిమతో అక్కడే ఉన్న బాలికపై పూనకం వచ్చి తాను సర్పాకారంలో స్వయంశక్తి స్వరూపుడిగా భక్తులను తరింపచేయడానికి అవతరించడాడని భక్తులకు తమ అంతర్యాన్ని తెలియచేసినట్లు పురాణగాద ప్రాచుర్యంలో ఉంది.కాల క్రమేనా చిన్నతిరుపతిగా మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర స్వామి పిలువబడుతుండడం విశేశం.

# పార్లమెంట్ ఎన్నికల్లో 14స్థానాలు గెలువడం ఖాయం

## ఎన్నికల అనంతరం రాష్టంలో బిఆర్ఎస్‌పార్టీ ఖాలీ

## ప్రభుత్వ విప్,డాక్టర్ రామచంద్రునాయక్

పెద్దవంగర,మార్చి24,ప్రభాతవార్త



రాష్ట్రంలో త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14స్థానాలు గెలువడం ఖాయమని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రూనాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని ఆర్.కె తండాలో కాంగ్రెస్‌పార్టీ రాష్ట నాయకులు నెహ్రూనాయక్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిఝాన్సి రెడ్డితో కలసి ఆయన మాట్లాడుతూ రైతుల పంటలు బాగా పండాలని అందుకు ఘన్‌పూర్ నుండి చెన్నూరు రిజర్వాయర్ వరకు కాంగ్రెస్ హయాంలో కాలువలు తవ్వించిందని కమీషన్లకు కక్కుర్తిపడి బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు చెన్నూరు రిజర్వాయర్‌ను ఓపెన్ చేయకుండా రైతులను నిండా ముంచిందన్నారు. రైతులను ఆదుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని నోరు ఉంది కదా అని ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. నియోజకర్గంలో ఎర్రబెల్లిని మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా, ఐదు సంవత్సరాలు రాష్ట మంత్రిగా పదవులు అనుభవించి పాలకుర్తి, చెన్నూరు నియోజకవర్గాలను ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు రైతులపై మొసలికన్నీరు కారుస్తూ రైతులకు నష్టపరిహారం ఇవ్వాలనడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని బిఆర్ఎస్ హయాంలో నష్టపోయిన రైతులకు ఎంత నష్టపరిహారం అందించారో తెలుపాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం రాష్టంలో బిఆర్ఎస్ పార్టీ ఖాలీ అవుతుందని జోస్యం చెప్పారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు పార్టీ గెలుపుకోసం సమిష్టిగా కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, పిసిసి సభ్యులు నిరంజన్‌రెడ్డి, పొడిశెట్టి సైదులు, బీసు హరికృష్ణ, రాజుయాదవ్, జగ్గానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చెక్ డ్యాం నిర్మాణం లోనే పగుళ్ళు

## - అధికారుల పర్యవేక్షణ లోపం.. రైతులకు శాపం...

చిట్యాల, మార్చి 24, ప్రభాతవార్త

మండలంలోని కాల్వపల్లి గ్రామ శివారు మోరంచవాగుపై నిర్మించిన చెక్ డ్యాం నిర్మాణంలో గుతేదారులు నాణ్యతకు తిలోధకాలిచ్చి నిర్మాణాలు చేపట్టడం వల్ల చెక్ డ్యాంకు ఆదిలోనే హంసపాదు లాగా పగుళ్ళు ఏర్పడి దర్శనమిస్తున్నాయి. రూ. రెండు కోట్ల నిధులతో కాల్వపల్లి గ్రామ శివారు మోరంచవాగు పై చెక్ డాం నిర్మాణం కోసం గత మూడేళ్ళ క్రితం నిధులు మంజూరి అయ్యాయి. టెండర్ల ద్వారా కాంట్రాక్టు పనులను దక్కించుకున్న గుత్తేదారులు నిర్మాణం పనుల్లో నాణ్యతకు తిలోదకాలిచ్చి పనులు చేపడుతున్నట్లు ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు. నిర్మాణం పనులు పూర్తికాకుండానే పనుల్లో నాణ్యత లోపం వల్ల చెక్ డ్యాం పగుళ్ళు ఏర్పడి దర్శనమిస్తున్నాయని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం కోట్లాది నిధులు ఖర్చుపెట్టి వాగులపై చెక్ డ్యాములు నిర్మించి రూతులకు సాగునీరు అందించేందుకు చేస్తున్న కృషి నీళ్లపాలు అవుతుందని రైతులు మండిపడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల గుత్తేదారులు నాణ్యతకు తిలోదకాలిస్తూ పనులను ఇష్టారాజ్యంగా చేపట్టి నిర్మాణాలు పూర్తయినట్లు చేతులు దులుపుకున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. కాగా ఈ విషయమై సంబంధిత ఐబీడీఈని వివరణ కోరగా చెక్ డ్యాం నిర్మాణంలో సైడ్ కాల్వకు పగుళ్ళు ఏర్పడిన మాట వాస్తవమేనని తిరిగి నిర్మాణం చేపట్టాలని గుత్తేదారుకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.




# తొర్రూరు వార్త

# రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

చిట్యాల, మార్చి 24, ప్రభాతవార్త

మండలంలోని కాల్వపల్లి గ్రామ శివారు మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ లను పట్టుకున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. అందుకు తండా గ్రామానికి చెందిన భూక్య సమ్మయ్య, హటకర్ రాజేష్‌లు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా నైనుపాప గ్రామ శివారు వద్ద పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. దాడుల్లో ఎం యాకయ్య పాల్గొన్నారు

# మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన సింగిల్ విండో డైరెక్టర్లు

కాటారం, మార్చి 24, ప్రభాతవార్త



సింగిల్ విండో డైరెక్టర్లు రాష్ట ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబును ఆదివారం కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ దబ్బేట స్వామి, డైరెక్టర్లు ఐలి రాజబాబు, అజయ్, దండు రాజయ్య,మారుపాక రాజేశ్వరి-వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

# తాడిచెర్ల యాదవ సంఘం ఎన్నిక

## - అధ్యక్షునిగా బొంతల రమేష్

మల్హార్‌రావు, మార్చి 24, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్లలో ఆదివారం యాదవులు ప్రత్యేక సమావేశం ఏర్పరచుకొని నూతన గ్రామ శాఖ కమిటీని ఎన్నుకొవడం జరిగింది. అఖిల భారత యాదవ మహాసభ గ్రామ నూతన కమిటీ అధ్యక్షునిగా బొంతల రమేష్ యాదవ్, ఉపాధ్యక్షునిగా పన్నాల రాజయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిగా రాగం రమేష్ యాదవ్, సహాయ కార్యదర్శిగా సింగనవేన రాజు యాదవ్, కోశాధికారిగా బొంతల కుమార్ యాదవ్ అదేవిధంగా గ్రామ యూత్ అధ్యక్షుడుగా రాగం సతీష్ యాదవ్, ఉపాధ్యక్షునిగా నీలం సతీష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా కురాకుల సుమన్ యాదవ్, కోశాధికారిగా గాధనవేన సాగర్ యాదవ్ తోపాటు పదిమంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాటారం డివిజన్ మాజీ అధ్యక్షుడు ఆత్యకూరి స్వామి యాదవ్, బోయిని రాజయ్య యాదవ్, యాదండ్ల రామయ్య యాదవ్, కొడారి బాపు యాదవ్, చింతల కుమార్ యాదవ్, మొగిలి రాజ్ కుమార్ యాదవ్, రాగం కుమార్ యాదవ్, ఐలయ్య యాదవ్ తోపాటు దాదాపు వందమంది యాదవులు పాల్గొన్నారు.

# కాకతీయుల కట్టడాలను భావితరాలకు అందించాలి

- ఆలయ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి
- కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ సభ్యులకు అండగా ఉంటాం
- డాక్టర్ లలితా దేవి రాజేశ్వరప్రసాద్

గణపురం, మార్చి 24, ప్రభాతవార్త





కాకతీయుల కట్టడాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కోటగుళ్ళ ఆలయ పోషకులు పరకాల లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ లలిత దేవి రాజేశ్వర్ ప్రసాద్ దంపతులు అన్నారు. శివరాత్రి ఉత్సవాలు విజయవంతమైన సందర్భంగా ఆదివారం కోటగుల్లు పరిరక్షణ కమిటీతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ లలితాదేవి దంపతులతో పాటు భూపాలపల్లి జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 16 సంవత్స రాలుగా ఆలయంలో తమ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం ఎంతో ఉత్సాహంతో పనిచేస్తున్న కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయంలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని కమిటి సభ్యులందరికి తాము అండతా ఉంటామని వారన్నారు. సమావేశం అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ లలితా దేవి రాజేశ్వరప్రసాద్ దంపతులతో పాటు డాక్టర్ కోడూర్ నవీన్ కుమార్ లను శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## గిరిజనులు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం

- నాబార్డ్ ఆధ్వర్యంలో షార్ప్ ద్వారా పశుసంపద అందజేత

మహాముత్తారం, మార్చి 24, ప్రభాతవార్త



మహాముత్తారం మండలం పెగడపల్లి గ్రామంలో నాబార్డ్ వారి ఆధ్వర్యంలో పనిచేస్తున్న షార్ప్ సంస్థ ద్వారా ట్రైబల్ డెవలప్ కింద గిరిజనులు ఆర్థికంగా ఎదుగాలనే లక్ష్యంతో ఎస్టీ లైన నాయకపు, కోయ, లంబాడి లకు వారి గ్రౌండ్ లెవల్లో రిపోర్ట్స్ పూర్తి స్థాయిలో తీసుకొని వారికి ఆదివారం నాబార్డ్ ఫీల్డ్ ఆఫీసర్ దామోదర్ మరియు రవి, కమిటీ సభ్యులు ముకులోత్ రాజన్న, చీపురు రాజయ్య, సువర్ణ, మరియు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ముదిరాజ్‌లకు మెపా అండగా

-నూతన వదూవరులకు పుస్తెమట్టెలు అందజేత

-41116 రూపాయలు అందించిన తెలంగాణ మెపా

దుగ్గొండి, మార్చి 24, ప్రభాతవార్త



మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన మేక రమేష్-కవితల కూతురు మేక ఇందు ముదిరాజ్ ఇదేగ్రామానికి చెందిన బూమ స్వరూప భాస్కర్ దంపతుల కుమారుదు బూమ నాగరాజు నూతన వదూవరుల వివాహానికి మెపాటీజీ ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మెపా రాష్ట్ర అద్యక్షులు పులి దేవేందర్ మాట్లాడుతూ నిరుపేద ముదిరాజ్ కుటుంబాలకు మనోదైర్యం కల్పించి అండగా నిలుస్తామన్నారు. పేద ముదిరాజ్ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తామన్నారు. అనంతరం నూతన జంటకు పెళ్లి పుస్తెమట్టెలు, 41116 రూపాయలు మెపా అందించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవిముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్‌కుమార్, గౌరవ అధ్యక్షులు డా.జగన్మోహన్, మెపా నాయకులు పెండ్యాల కృష్ణ, పెండ్యాల యాదగిరి, దండు నర్సయ్య, దండురవి, దండురాజు, దండుకుమార్, గిన్నెస్వామి, మేక నవీన్, సింగారపు రామకృష్ణ, పిట్టల కుమారస్వామి, చొప్పరి శోభన్, గాలి సంపత్, దండు రమేష్, సొడారపు బాలయ్య, తోటకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల వాహన తనిఖీలు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 24 :

మణుగూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో పట్టణం లోని ప్రధాన కూడళ్లలో ఆదివారం విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహి ంచారు. మణుగూరు ఎస్సై రాజేష్ తన సిబ్బందితో కలిసి వాహన పత్రాలు పరిశీలించారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని వారి వివరాలు సేకరించారు. అనంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి కేసులు నమోదు చేశారు. పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## లెప్రసీ సర్వే విజయవంతం

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 24 :



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన లెప్రసీ సర్వే విజయవంతంగా ముగిసిందని నోడల్ పర్సన్ రాంప్రసాద్ ఆదివారం తెలిపారు. ఈ నెల 11 నుండి 24 తేదీ వరకు 14 రోజుల పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింట సర్వే నిర్వహించి అనుమానిత కేసులను ఆరోగ్య కేంద్రానికి పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ నాయకుడు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఒక రోగికి రక్తదానం చేసి తన మానవత్వాన్ని చాటుకున్న కనుబుద్ది దేవాను పలువురు ప్రశంసించారు. దుమ్ముగూడెం మండలం కే.లక్ష్మీపురం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు కనుబుద్ది దేవా కూనవరం మండలం గండికొత్తగూడెం గ్రామానికి చెందిన తెల్లం పొద్దయ్య అనే రోగికి రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న అతడిని ఆదుకున్నాడు. దుమ్ముగూడెం పొలిటికల్ గ్రూప్‌లో పోస్టును చూసి బీ పాజిటివ్ రక్తం కావాలని పోస్టులో రోగి బంధువులు చేసిన విజ్ఞప్తికి స్పందించి భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెల్లం పొద్దయ్యకు రక్తదానాన్ని చేశాడు. సకాలంలో స్పందించి మానవత్వం చాటుకున్న కనుబుద్ధిదేవాను పలువురు రాజకీయ నాయకులు ప్రజలు అభినందించారు.

## ఇంటి నిర్మాణానికి ఉచిత ఇసుక రవాణా పాలసీపై హర్షం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

స్థానికంగా ఇంటి నిర్మాణాలకు ఉచితంగా ఇసుకను తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్‌లకు ఉత్తర్వులు జారీ చేయడంపై భద్రాచలం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామానికి చెందిన లంకా శివకుమార్ ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. స్థానిక అవసరాలకు పేద వాడి ఇంటి నిర్మాణానికి ఉచితంగా ఇసుక రవాణా తీసుకెళ్ళుటకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని పేద వాడి ఇండ్ల నిర్మాణానికి ఎంతో ఉపయోగపడుతుందని ప్రభుత్వం ద్వారా ఇసుక రవాణాకు అనుమతులు ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## లింగయ్యగౌడ్‌ను పరామర్శించిన గౌడసంఘ నేతలు

కార్పొరేషన్, మార్చి24, ప్రభాతవార్త:-

హైద్రాబాద్‌లోని కేర్ హాస్పిటల్‌లో హార్ట్‌బైపాస్ సర్జరీ చేయించుకొని వచ్చిన జిల్లా గౌడ సంఘ నాయకులు మార్కలింగయ్య గౌడ్‌ను ఆరెకోడు గ్రామానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. పరామర్శించిన వారిలో ఖమ్మంజిల్లా గోపాఅధ్యక్షులు గుడిద శ్రీనివాస్ గౌడ్, జిల్లా తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తి నెహ్రుగౌడ్, కోశాధికారి వద్దకొండ శ్రీనివాస్‌గౌడ్, సిలువేరు సత్యనారాయణగౌడ్‌లు కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## హోళీ పండుగ శుభాకాంక్షలు

-మేయర్ పునుకొల్లు నీరజ

కార్పొరేషన్,మార్చి24, ప్రభాతవార్త:-

హోలీ పండుగ సందర్భంగా ఖమ్మంనగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.పండుగ విశిష్టతను తెలియజేస్తూ హోలీ పండుగను పురస్కరించుకొని కామ దహనం కార్యక్రమం జరుపుకుంటారు. హోలీ అనే రాక్షసుడిని దహనం చేసినందుకు సంబరాలు చేసుకోవడానికి మంటలు వెలిగిస్తారు. చీకటిపై-వెలుగు, చెడుపై-మంచి,దు:ఖంపై ఆనందం, సాధించిన విజయాన్ని గుర్తు చేస్తుందని అన్నారు.హోలీకి ముందు రోజు రాత్రిపలు ప్రాంతాల ప్రజలు ఈ సంప్రదాయానికి అనుగుణంగా కామదహనం చేస్తారు.వసంతోత్సవంగా జరుపుకునే రంగులపండుగ హోలి నగర ప్రజలు హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు.

## అభివ్యక్తి వైవిధ్యమే అనల్పం సంకలన సారం

ఖమ్మం కల్చరల్, మార్చి24,ప్రభాతవార్త:-

ఖమ్మం టెండర్ రూట్స్‌లో ఆదివారం రాత్రి ప్రముఖ కవి న్యాయవాది శేషభట్టార్ రఘు రాసిన అనల్పం పుస్తక పరిచయంలో పలువురు వక్తలు కవుల ఆత్మీయుల మద్య కవితా సంకలన పరిచయ ఆహ్లాదంగా జరిగింది.విఆర్ తూములూరి అధ్యక్షతలో జరిగిన ఈ సభకు ముఖ్య అతిధిగా వధుల శివకుమార్ మాట్లాడుతూ శేషభట్టార్ రఘు కవిత్వ లోతులు తెలిపిన మనిషి.సమర్థత వివేచన సహృదయత ఉన్న కవి.వ్యవస్థ సమస్త సంవేదనలను స్పృశించిన వాడే కవి రఘులో వైవిధ్యమైన శిల్ప చాతుర్యం ఉన్న ప్రాచీన ఆధునిక రెండు పాయలనూ సంలీనం చేసిన విద్వత్ కవి అని అన్నారు.కవిత్వం,కళ సమాజ ప్రయోజనం కోసం ఉండాలి అనీ మానవ సంబంధాలు కలిపి కుట్టేది కవిత్వం అని అన్నాను. విద్యావేత్త రవిమారుత్, రౌతురవి, డా.నంది గామ, నిర్మలకుమారి,షుకూర్, ఫణి,మాధవి,కన్నెగంటి వెంకటయ్య, శుభాషిని.పొత్తూరి సీతారామారావు, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల స్వేచ్ఛ అంబేద్కర్

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



దేశంలోని పేద ప్రజల స్వేచ్ఛకు అంబేద్కర్ వల్లనే తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. ఆదివారం అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతురాజు లాలయ్య ఆదేశాల మేరకు భీమదేవరపల్లి రత్తయ్యరు గ్రామంలో మండల కన్వీనర్ ఎల్తూరు ప్రేమ్‌రాజ్, బొల్లంపల్లి రాజు ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రకాష్ హాజరై, మాట్లాడుతూ.. పేద ప్రజలు స్వేచ్ఛగా ఈ దేశంలో మనుగడ సాగిస్తున్నారంటే కేవలం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అని కొనియాడారు. రాష్ట్రంలోని 33 జిల్లాలలో 119 నియోజకవర్గాల్లో మండలంలో కమిటీలు వేస్తూ ఆదివారం రత్నగిరిలో వేయడం జరిగిందని, గ్రామ కమిటీ అధ్యక్షులుగా చిట్టపల్లి రమేష్, ప్రనధాన కార్యదర్శిగా గడిపే నవీన్, కార్యదర్శిగా గడిపే రవీందర్ తో పాటు కార్యవర్గ సభ్యులు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రేణిగుంట బిక్షపతి, అంబేద్కర్ సంఘం మాజీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి అశోక్, ఐలయ్య, ఎంఎస్పి మండల అధ్యక్షులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొరం టిప్పర్లు పట్టివేత

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



రత్నగిరి గ్రామంలో అక్రమ మొరం టిప్పర్లను వంగర ఎస్ఐ వెంకటేశ్వర్లు పట్టుకున్నారు. ఆదివారం వంగర ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం రత్నగిరి శివారులోని గుండెల్ని మొగిలి పట్టా భూమిలో పట్టాదార్ అనుమతి ప్రభుత్వ అనుమతి లేకుండా రత్నగిరి నుండి హుజురాబాద్‌కు సంపంగి సాంబయ్య, మాట్ల అభిషేక్, అజయ్, ఏపీ టీఏ 30 టీఏ 4624, టీఎస్ 03 టీయు 6859 టిప్పర్లతో అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని డ్రైవర్లపై టిప్పర్ యాజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శ

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



ముస్తాపూర్ గ్రామంలో మృతుడి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం ఇటీవల అనారోగ్యంతో తహసిల్దార్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న సదానందం మృతి చెందారు. సదానందం మృతి చెందిన కారణాలు తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపి మృతుడి కుటుంబానిన ఎంసిఆర్‌సి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య, కేతిరి లక్ష్మారెడ్డి, మంగ రామచంద్రం, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, ప్రవీన్ రెడ్డి, మాడుగుల సంపత్ తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాలకు బియ్యం పంపిణీ

-తాంగ్గెళ్ల రమేష్

ఎల్కతుర్తి ప్రభాతవార్త:



ఎల్కతుర్తి మండలం గోపాల్‌పూర్ గ్రామంలో ఇటీవల మరణించిన జూపాక సెడ్రేక్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపిన తంగళ్ళపల్లి రమేష్ అనంతరం వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు ఒక సేవకుడిగా తన కర్తవ్యం నిర్వహిస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఎల్కతుర్తి మండలంలోని ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహాకారాలు చేయడానికి ముందంజలో ఉంటానని, నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడంలో ఎంతో సంతోషకరంగా ఉందని, ఇలాంటి సేవా కార్యక్రమాలకు దైవసహంతో పాటుగా ప్రజల యొక్క ఆశీర్వాదం ఉంటే నియోజకవర్గ స్థాయిలో కూడా సేవా కార్యక్రమాలు చేపట్టడానికి కూడా ముందుంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల తిరుపతి, తాళ్ల తిరుపతి, ఉట్కూరి రవీందర్, పోగుల హైజాక్, చిలుముల వినోద్‌కుమార్, అల్లకొండ మధు, రాకేష్, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

ఎస్ఐ గోదావరి రాజకుమార్

ఎల్కతుర్తి ప్రభాతవార్త:



మండలంలోని గ్రామాల్లోని యువతి యువకులకు, గ్రామాల ప్రజలకు ఎస్సై గోదరి రాజకుమఠ్ హోలి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సరదాకు గ్రామాల్లోని చెరువులు, కుంటలు, ఎస్ఆరెస్పీ కెనాల్ కాల్వలో ఈతకు వెళ్లకుడదని, హోలీ పండుగ జరుపుకున్నాక సరదగా యువకులు చెరువుల్లో, కుంటల్లో, కెనాల్లో ఈతకు వెళ్లకూడదని అన్నారు. కెనాల్లో నీటి ఉధృతి ఎక్కువ ఉన్నందున కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. నీటి ప్రవాహం ఎక్కువ ఉండడం వల్ల కొట్టుకపోయే ప్రమాదం ఎక్కువ ఉందని సందర్భంగా అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు, ఒక్కపూటట తరగతులు నిర్వహించడం వలన తల్లిదండ్రులు విద్యార్థులపై నిఘా ఉంచాలని అన్నారు. ప్రజలు కెమికల్స్ రంగులతో అప్రమత్తంగా ఉండాలని, సహజ సిద్ధమైన రంగులు వాడుకోవాలని కోరారు. కెమికల్స్ కలిపిన రంగులను వాడటం వలన అనారోగ్య సమస్యలు తలెత్తి కంటి సమస్యలతో బాధపడతారని సందర్భంగా అన్నారు.

## జంగా రాఘవరెడ్డిని కలిసిన నాయకులు

ఐనవోలు,మార్చి24,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ అండ్ గ్రోవర్ ఫెడరేషన్ చైర్మన్‌గా నియమితులైన జంగా రాఘవరెడ్డిని ఐనవోలు మండల రెడ్డి సంఘం నాయకులు కలిశారు. ఆదివారం జంగా రాఘవరెడ్డి ఫామ్‌హస్‌లో ఆయనను మండల రెడ్డి సంఘం అధ్యక్షులు చింతలపురి హరికృష్ణరెడ్డి, దివాకర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, బీరం దేవేందర్‌రెడ్డి, యాదవరెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.






## ఎంపిటిసి కుటుంబానికి పరామర్శ

పర్వతగిరి, మార్చి 24, ప్రభాతవార్త



మండలంలోని దౌలత్‌నగర్ శివారు తీతామన్‌తండాలో యంపిటిసి మాలోతు కాంతమ్మ లాలు తల్లి మృతిచెందగా పలువురు నాయకులు వారిని పరామర్శించి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యంపిపి కమలాపంతులు, జిల్లా పరిషత్ కోఆప్టెడ్ సభ్యులు మహ్మద్ సర్వర్, పర్వతగిరి ఎంపిటిసి మాడ్గుల రాజు, తండా నివాసి పర్కాల ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ మాలోతు చందూలాల్, ఎంపిటిసి కాంతమ్మ లాలు, నాయకులు మాలోతు గోపి, జాటోతు బద్రుత, బల్లు, కోప్యా, జనార్ధన్, బీలు పాల్గొన్నారు.

## జంగాకు పలువురి శుభాకాంక్షలు

ప్రభాతవార్త-బాలసముద్రం:



తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్‌గా నియమితులైన శుభ సందర్భంగా జంగా రాఘవరెడ్డికి ఆదివారం ఫార్మ్ హౌస్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పుష్పగుచ్ఛాలతో, పూలతో తరలివచ్చి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

## దొమ్మాటికే ఎంపి టికెట్ కేటాయించాలి

-14వ వార్డు కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతిగౌడ్

పరకాల, మార్చి 24, ప్రభాతవార్త



వరంగల్ పార్లమెంట్ టిక్కెట్ దొమ్మాటి సాంబయ్య కు కేటాయించాలని పరకాల మున్సిపల్ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతిగౌడ్ కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్‌లో ఏడు నియోజకవర్గాలలో ఆరు ఎమ్మెల్యే స్థానాలు కాంగ్రెస్ పార్టీ ఉండగా ఒక్క స్థానంలో బిఆర్ఎస్ ఉన్నాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పరకాలలో ఆధిక్యంతో గెలుపొందిన క్రమంలో వరంగల్ పార్లమెంట్ టికెట్ సాంబయ్యకు ఇస్తే వివిధ నియోజకవర్గంఒలని ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు భుజాలపై వేసుకొని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటానమ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో నాయకుడిగా కొనసాగుతూ పార్టీకి కూడా అంకిత భావంతో సేవ చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం తన వంతు కృషి చేశారని వివరించారు. రాభోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున దొమ్మాటి సాంబయ్యకు ఎంపిగా పోటి చేసే అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ అదిష్టానాన్ని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు.

# మత్స్యకారుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తా

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి పాటుపడతా

సీతక్క సహకారంతో 30 మంది మత్స్య కార్మికులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించేలా కృషిచేస్తా

మత్స్యకార్మిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు సాదు రఘు



**ములుగు, మార్చి 24, ప్రభాతవార్త :** మత్స్యకారుల సంక్షేమానికి అహర్నిశలు కృషిచేస్తానని ములుగు జిల్లా మత్స్యకార్మిక సహకార సంఘం అధ్యక్షులు సాదు రఘు అన్నారు. ములుగు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికయ్యాడు. ములుగు మండలం బండారుపల్లి గ్రామానికి చెందిన రఘు పట్టభద్రుడు, గతంలో ములుగు సొసైటీకి రెండు సార్లు చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ములుగు సొసైటీకి రెండు సార్లు ఏకగ్రీవంగా ఎన్నికైన సమయంలో మత్స్యకారులకు ఎంతగానో సేవచేశారు. ఆయన సేవలు గుర్తించిన ములుగు జిల్లా అన్ని సొసైటీల చైర్మన్‌లు, డైరెక్టర్లు జిల్లా మత్స్యపారిశ్రామిక సహకారం సంఘం చైర్మన్‌గా సాదు రఘును కోరుకున్నారు. ఈ నేపథ్యంలో 11 మంది డైరెక్టర్లు ఒక్క తాటిపై నిలబడి రఘును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన ప్రభాతవార్త తో మాట్లాడుతూ మత్స్యకారులు, డైరెక్టర్లు తనపై ఎంతో నమ్మకంతో పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్‌గా నియమించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లాలో మొత్తం 42 మత్స కార్మిక సొసైటీలు ఉన్నాయని, 2017 వ సంవత్సరం నుండి ఇప్పటి వరకు 30 మంది మత్స కార్మికులు చనిపోగా వారు ఎక్స్‌గ్రేషియాకు నోచుకోలేదని ఆయన ఆవేదన చెందారు. ములుగు జిల్లా పరిధిలో 30 మంది మత్స్యకారులు చనిపోగా గత ప్రభుత్వం తీరుతో వారికి ఇంత వరకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని ఆయన కోరారు. చేపల వేటలో తమ ప్రాణాలు కోల్పోయిన మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బాధిత కుటుంబాలకు జిల్లా మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఎక్స్‌గ్రేషియా అందేలా కృషిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే ఎంతో దుర్భర జీవితాలు గడుపుతున్న ముదిరాజులను బీసీ డి నుండి బీసీ ఏ గ్రూపులోకి మార్చాలని, కోర్టు తీర్పు సైతం వచ్చిందని, కోర్టు తీర్పును అమలు చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే గత ప్రభుత్వం మత్స్యకారుల సొసైటీలకు ఉచిత చేప పిల్లలను దళారుల ద్వారా పోయడం జరిగిందని, దీనితో సరైన నాణ్యమైన చేప పిల్లలు పోయకపోవడం కారణంగా ముదిరాజులు నష్టపోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వమైనా సొసైటీలకు డబ్బులిస్తే వాటితో వారికి కావాల్సిన నాణ్యమైన చేప పిల్లలను చెరువులు, కుంటల్లో పోసుకొని లబ్ధిపొందుతారని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న కుంటలు, చెరువులపై పూర్తి హక్కు ముదిరాజులకే చెందుతుందని ఆయన తెలిపారు. ములుగు జిల్లా పరిధిలో ముదిరాజులు మహిళా సొసైటీలను ఏర్పాటు చేసుకోవాలని, వారికి ప్రభుత్వ పరంగా వంద శాతం రివాల్వింగ్ ఫండ్ వస్తుందని రఘు వివరించారు. ముదిరాజులు తమ పిల్లలకు విద్యావంతులను చేయాలని, విద్యతో విజ్ఞానం పెరుగుతుందని ఆయన వివరించారు.




## ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బాదం ప్రవీణ్



**ములుగు, మార్చి 24, ప్రభాతవార్త :** ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకుడు బాదం ప్రవీణ్ అన్నారు. ములుగు మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన గట్టమ్మ ఆటో యూనియన్ డ్రైవర్లు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు బాదం ప్రవీణ్ ను ఆదివారం తన నివాసంలో కలిసి తమ సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం ఆటో డ్రైవర్లు బాదం ప్రవీణ్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు ముదాం శ్రీను, గౌరవ అధ్యక్షుడు పాపయ్య, ఉపాధ్యక్షుడు రవీందర్, క్యాషియర్ అజ్మత్, శోభన్, రాజేందర్, సుమన్, రమేష్, సురేష్, పాషా, శ్రీనివాస్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంతటి త్యాగానికైనా సిద్ధపడి పని చేస్తుంది టిబిజికెఎస్

టిబిజికెఎస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిర్యాల రాజిరెడ్డి




**గోదావరిఖని, ప్రభాతవార్త.** సింగరేణి సంస్థ పరిరక్షణకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) ఎంతటి త్యాగానికైనా సిద్ధపడి పని చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిర్యాల రాజిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గోదావరిఖనిలోని టిబిజికెఎస్ కేంద్ర కార్యాలయంలో ఆయన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కార్మిక హక్కుల సాధన కోసం దశలవారీగా ఉద్యమ కార్యాచరణను అమలు చేయబోతున్నట్లు ఆయన వెల్లడించారు. వర్కింగ్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు 30 మంది సభ్యులతో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు వివరించారు. చర్చల కమిటీ ప్రతినిధులు, కేంద్ర కమిటీ కార్యవర్గ సభ్యులు, వివిధ డివిజన్ల ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు ఉంటారని వెల్లడించారు. కార్మిక సంఘం నిబంధనల మేరకు యూనియన్ కార్యకలాపాలు కొనసాగిస్తూ, కార్మిక వర్గ సంక్షేమం, కార్మిక కుటుంబాల సంక్షేమానికి కృషి చేస్తామని వివరించారు. రాబోయే కాలంలో గని స్థాయి నుంచి కేంద్ర కమిటీ వరకు నూతన నాయకత్వాన్ని ఎన్నుకుంటామని తెలిపారు. ఏప్రిల్ మాసంలో యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో స్టీరింగ్ కమిటీ నాయకులు నూనె కొమురయ్య, మాదాసి రామ్మూర్తి, పర్లపల్లి రవి, ఎల్.వెంకటేష్, వడ్డేపల్లి శంకర్, చెల్పూరి సతీష్, చెలుకలపల్లి శ్రీనివాస్, పల్లె సురేందర్, సర్వోత్తమ్ రెడ్డి, పులిపాక శంకర్, బొగ్గుల సాయి, ఉప్పులేటి తిరుపతి, గడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. శనివారం గోదావరిఖనిలో జరిగిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ చేసిన తీర్మానాలను ఆయన వెల్లడించారు. సింగరేణి సంస్థలో కొత్తగా ఉద్యోగాలు కల్పించడానికి అనుగుణంగా సింగరేణి సంస్థ ఆధ్వర్యంలోనే కొత్త గనులు ప్రారంభించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచే విధంగా పోరాట కార్యక్రమాలను చేపడుతారని తెలిపారు.

## వానరానికి అంత్యక్రియలు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.** రామగిరి మండలం వెంకట్రావ్‌పల్లి గ్రామంలో వానరానికి ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. విద్యుదాఘాతానికి గురైన వానరాన్ని ఆపై కోతులు దాడి చేయడంతో మృతి చెందింది. సకాలంలో పశు వైద్యులు చికిత్స చేసిన కూడా లాభం లేకపోయింది. తదనంతరం గ్రామస్తులు వానరానికి దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావ్‌పల్లి మాజీ ఎంపిటిసి తిరుపతి, వెంకట్రావ్‌పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బూడిద సమ్మయ్య, సత్యనారాయణ, చాట్ల సదానందం, శ్రవణ్, శంకర్, కొమురయ్య, నారాయణ, మహిళలు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం

**గోదావరిఖని, ప్రభాతవార్త.** స్థానిక ఇల్లందు గెస్ట్‌హౌస్‌లో సింగరేణి ఆర్జీ 1 సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవీ విరమణ, బదిలీపై వెళ్తున్న సింగరేణి అధికారులకు ఆదివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 1 జీఎం చింతల శ్రీనివాస్ హాజరై బదిలీపై వెళ్తున్న పి.నాగేశ్వర రావు, పదవీ విరమణ పొందుతున్న కె.కోటేశ్వర్ రావుకు జీఎం చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు టి.రాజలింగు, ప్రధాన కార్యదర్శి ఎ.రాంరెడ్డి, కోశాధికారి ఎ.రాజమొగిలి, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్.స్వామి, కుర్మ శ్రీనివాస్, కె.భద్రయ్య, కొల్లూరి శ్రీనివాస్, సిహెచ్.తిరుపతి, జాని, చింతల సతీష్, కొల్లూరి విజయేందర్, సిహెచ్.కొండల్ రావు, గంగరాజు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యక్తికి 14 రోజుల రిమాండ్



**ముస్తాబాద్, ప్రభాతవార్త.** అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తిని 14 రోజుల జుడిషియల్ రిమాండ్‌కు తరలించామని ముస్తాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సిద్దిపేట జిల్లా దులిమెట్ట మండలం మద్దురు కొండాపూర్ గ్రామానికి చెందిన ఇస్లావత్ భాస్కర్ అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను టిఎస్ 12 యుసి 4693 నెంబర్ గల టిప్పర్‌లో అక్రమంగా రవాణా చేస్తుండగా, ముస్తాబాద్ మండలం రాంరెడ్డిపల్లె గ్రామంలో ముస్తాబాద్ పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు అతన్ని సిరిసిల్ల న్యాయమూర్తి ముందు హాజరు పరచగా, 14 రోజుల జుడిషియల్ రిమాండ్ విధించడంతో రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ శేఖర్ రెడ్డి వివరించారు. అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ శేఖర్ రెడ్డి హెచ్చరించారు.

## ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రమాదకరంగా మంచినీటి బావి

- పైకప్పు లేని కారణంగా పరిస్థితి

**ముస్తాబాద్, ప్రభాతవార్త.** ముస్తాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న మంచి నీటి బావి ప్రమాదకరంగా ఉంది. 1 నుంచి 5వ తరగతి వరకు సుమారు 50 మంది పైచిలుకు చిన్నారి విద్యార్థులు ఈ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు.

పాఠశాల ఏర్పాటుకు ముందు నుంచి ఈ ప్రాంతంలో ఈ మంచినీటి బావి ఉంది. ఈ మంచినీటి బావి వద్ద మోటార్లు బిగించి ప్రజలకు పైప్‌లైన్ ద్వారా మంచినీటి సరఫరా జరుగుతుంది. అయితే పాఠశాలకు ముందుగా భాగంలోనే ఈ పెద్ద మంచినీటి బావి ఉండగా, ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా గతంలో బావి చుట్టూ ఇనుప జాలిని ఏర్పాటు చేశారు. అయినప్పటికీ బావిపై నుంచి ఎలాంటి పైకప్పు లేని కారణంగా అనుకోని పరిస్థితుల్లో దురదృష్టవశాత్తు ఈ బావి వద్ద ప్రమాదాలు చోటు చేసుకునేందుకు అవకాశాలు ఉన్నాయి.

అయితే పాఠశాల పిల్లలు ఆడుకునేందుకు కొంత స్థలం మాత్రమే ఉండటంతో ఎప్పుడేం జరుగుతుందోనని చిన్నారుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. బావి చుట్టూ ఇనుప జాలి ఉన్నప్పటికీ బావిపై నుంచి పైకప్పు నిర్మాణం చేపట్టాలని చిన్నారి విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయంలో గతంలో అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు చేపడుతామని చెప్పినప్పటికీ ఇంత వరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. దురదృష్ట వశాత్తు ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకముందే బావికి పైకప్పు ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## అర్ధరాత్రి అక్రమ మట్టి రవాణాను అరికట్టండి

జెసిబిలతో పెద్ద ఎత్తున తవ్వకాలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఖజానాకు ఆదాయాన్ని సమకూర్చాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు... అక్రమార్కులు రెచ్చి పోతున్నారు... యథేచ్ఛగా అధికారుల కళ్ళుగప్పి అక్రమంగా మట్టిని దోచుకెళ్తున్నారని, దానిని అరికట్టాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని పెద్దపల్లి పట్టణం శాంతి నగర్‌కు చెందిన సానికొమ్ము రాంరెడ్డి కోరారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో అనేక ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా రాత్రి వేళల్లో జెసిబి లారీలల్లో మట్టిని తరలిస్తున్నారని, అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని వాపోయారు. పెద్దపల్లి మండలంలోని గౌరెడ్డిపేట, తుర్కలమద్దికుంట, భోంపల్లి, జూలపల్లి, ఎలిగేడు, మండలంలోని ర్యాకల్ దేవ్‌పల్లి తదితర మండలాల్లో గుట్టు చప్పుడు కాకుండా మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న అక్రమ మట్టి వ్యాపారులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని మండిపడ్డారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి, అక్రమ మట్టి దందాను అరికట్టాలని కోరారు.

# అడవుల్లో మనుగడే మానవాళికి భవిష్యత్తు...

ఆహ్లాదకరాన్ని ఇచ్చే వన్యప్రాణులను కాపాడడం అందరి బాధ్యత

వేటగాళ్ళ బారి నుంచి వన్యప్రాణాలను కాపాడిన సెక్షన్ అధికారి, సిబ్బంది

తీవ్రంగా గాయపడిన జింకకు వైద్యం చేసిన పశువైద్యుడు రాజు

మేడారం అడవిలో వన్యప్రాణాలను పటిష్ట భద్రత చర్యలు

అభినందించిన పలు గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు





**మేడారం, ప్రభాతవార్త :**

అడవుల మనుగడే మానవాళికి భవిష్యత్తుగా మారింది. ప్రస్తుత వాతావరణం కలుషితమవుతున్న తరుణంలో వర్షాలు పడక మానవులంతా రకరకాల వ్యాధులతో పంటలు పండక ఇబ్బందులు పడుతున్నారు. అడువులే ముఖ్య ఆధారమని దోరణిగా నెలకొంది. అడవులను కాపాడితేనే వర్షాలు కురుస్తాయి. లేకపోతే వాతావరణం కలుషితమయ్యి మానవుల మనుగడ ప్రశ్నార్ధకరంగా మారుతుంది. ఈ క్రమంలో ములుగు జిల్లాలోని 9 మండలాల్లో మేడారం అడువులు ప్రతిష్టాత్మకంగా మారాయి. మిగతా మండలాలతో పోల్చుకుంటే తాడ్వాయి మండలంలోని అడవులు చెక్కు చెదరకుండా ఉన్నాయి. మండల వ్యాప్తంగా నెలకొని ఉన్న గ్రామాలలో విద్యావంతులు, మేధావులు వివిధ శాఖల ఉద్యోగులు ప్రొఫెసర్‌లు మిగతా ప్రజలకు అవగాహన కల్పించి అడవులు నరికివేయకుండా ప్రజలను చైతన్యవంతం చేయడంలో అగ్రస్థానంలో నిలిచారు. అంతేకాకుండా తాడ్వాయి నుంచి మేడారం వైపుగా ఉన్నటువంటి అడవులు చెక్కు చెదరకుండా ఉన్నాయి. ఆహ్లాదకరాన్ని ఇస్తూ అడవుల్లో సంచరించే వన్యప్రాణులు అందాన్ని ఇస్తున్నాయి. ఇటీవల కాలంలో గొత్తి కోయలు జంతువులను వేటాడటం కోసం అడవుల్లో తిరగాడే జంతువులపై బానాలను విసరడం మొదలు పెట్టారు. విధులు నిర్వహిస్తున్న సెక్షన్ అధికారి లింగయ్య బీట్ అధికారులు బేస్ క్యాంపు సిబ్బంది దృష్టి పడింది. తాడ్వాయి సమీపంలోని సారలమ్మ గుడి వద్ద చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. విధుల నిర్వహణలో భాగంగా చెక్‌పోస్టు వద్ద ఉన్న అటవీ శాఖ అధికారులకు బాణం కుచ్చుకుని ప్రాణాపాయంలో జింక పిల్ల పరుగులు తీస్తున్న క్రమంలో కనపడింది. వెంటనే వెంబడించి వాగులో పడిన జింక పిల్లను కాపాడి తాడ్వాయిలోని పశువుల ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యుడు డా.రాజు కుచ్చుబాణాన్ని తొలగించి తీవ్రంగా గాయపడిన జింకపిల్లను వైద్యం చేసి కట్టుకట్టారు. ఆ వన్యప్రాణిని సెక్షన్ అధికారి లింగయ్య రేంజర్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. రేంజర్ చౌకత్ అలీ వరంగల్ జూ పార్క్‌లో వేశారు. ఇలాంటి సంఘటన రెండు దఫాలుగా జరిగింది. వన్యప్రానులను వేటగాళ్ళ బారి నుంచి కాపాడేందుకు సెక్షన్ అధికారి లింగయ్య బీట్ అధికారులిద్దరూ బేస్ క్యాంపు సిబ్బంది పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. అంతేకాకుండా సమీపంలోని గొత్తికోయ గూడెంలను సందర్శించి అడవులను నరకకుండా జంతువులను వేటాడకుండా గొత్తికోయలకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా గొత్తికోయలకు ఈజీఎస్ పనుల కింద రోజువారీగా ఉపాధి పనులు కల్పించే విధంగా స్థానిక ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్ళారు. వన్యప్రాణులను కాపాడేందుకు పలు గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు, ఫారెస్టు అధికారులను అభినందించారు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి వెళ్ళింది. ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణఆదిత్య, సెక్షన్ అధికారి లింగయ్య, బీట్ అధికారులను ప్రశంసించారు. కానీ ఉన్నతాధికారులు మాత్రం ఈ విషయం తెలుసుకుని వన్యప్రాణులను కాపాడిన ఫారెస్టు అధికారులను సిబ్బందిని అభినందించకపోవడం ఆవేదన భరితంగా మిగిలిందని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. విధుల నిర్వహణలో బాధ్యతగా పనిచేసి అడవులను వన్యప్రాణులను కాపాడేందుకు తమదైన శైలిలో పనిచేస్తున్నారు. ములుగు జిల్లాలోని మేడారం అడవులు ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాయి.

## కన్నుల పండుగగా కొనసాగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు

ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న జిఎం దంపతులు



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. ఆదివారం మహాపూర్ణాహుతి హోమం, పుష్కరిణిలో చక్రస్నానం, అవమృత, యాజమానులకు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాద గోష్టి, అన్నప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. మహాపూర్ణాహుతి హోమం, పుష్కరిణిలో చక్రస్నానం పూజా కార్యక్రమాల్లో ఏరియా జీఎం ఎల్‌వి.సూర్యనారాయణ మాలతి దంపతులు పాల్గొన్నారు. వేద పండితులు జగన్నాథ ఆచార్యులు, మధుసూదనాచార్యులు, భాను ప్రసాదాచార్యుల బృందం శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వార్షిక సంవత్సరంలో ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తూ, ఉద్యోగులకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు నిండుగా ఉండి సింగరేణి సంస్థ మంచి ఉత్పత్తి, ఉత్పాదకత సాధించాలని జీఎం ఎల్‌వి.సూర్యనారాయణ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 3 ఏరియా జీఎం సుధాకర్ రావు అలివేణి, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఎస్ఓటూజీఎం బచ్చ రవీందర్, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, విజయ దంపతులు, డిజీఎం పర్చేజ్ హరినారాయణ, డిజీఎం ఐఈ మురళీకృష్ణ, జెఇ సివిల్ రాధాకృష్ణ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఆర్జీ 2 ఏరియా, ఇతర అధికారులు, ఉద్యోగులు, యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీలోని అశేషమైన స్వామి వారి భక్తులు పాల్గొన్నారు.

## మంథని మున్సిపాలిటిలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

**మంథని - ప్రభాతవార్త**

మంథని మున్సిపాలిటి పరిధిలోని అన్ని వార్డులో ఏలాంటి తాగునీటి సమస్య లేకుండా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని శ్రీరాంనగర్ ప్రాంత ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారనే సమాచారంతో అక్కడి వాటర్‌ట్యాంక్ పైపులైన్లను పరిశీలించారు. వెంటనే మిషన్‌భగీరథ ఏఇ తో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్బంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ శ్రీరాంనగర్ ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని పైప్‌లైన్ కొంత చెడిపోవటంతో ఇబ్బందులు పడుతున్నారని అవసరమైన చోట్లలో కొత్త పైపులైన్ వేయిస్తామన్నారు. కాగా శ్రీరాంనగర్ ప్రజలు తమసమస్యను చెప్పిన వెంటనే చైర్‌పర్సన్ రమ సురేష్‌రెడ్డి వచ్చి సమస్యను పరిష్కరించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ సీపతి బానయ్య, స్థానిక కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.






## ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డిలపై ఆరోపణలు సరికాదు



**దేవరుప్పుల, మార్చి24 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా మండల ఇన్‌చార్జి కకిరాల హరిప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ గత మండలపార్టీ అధ్యక్షుడు పెద్దికృష్ణమూర్తిస్థానంలో కొత్తగా నియమించిన నల్ల శ్రీరాములును అన్ని గ్రామపార్టీ అధ్యక్షుల సూచన మేరకే మార్పుచేశామని, అది జీర్ణించుకోలేక పెద్దికృష్ణమూర్తి ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్‌చార్జిలపై అక్రమ ఇసుక అని బూటకపు ఆరోపణలు చేస్తున్నారని, తాను చేస్తున్న ఆరోపణలు అన్ని అవాస్తవం అని పాలకుర్తి నియోజకవర్గ అబివృద్ధి కోసమే ఝాన్సీరెడినడ రాజకీయాల్లోకి వచ్చారని, తనకు అమెరికాలో కోట్ల ఆస్తులు వదిలి తన సొంతగడ్డకు మేలుచేయాలని ఉద్దేశంతో వాచ్చరే తప్ప తమ సొంత లాభంకోసం రాలేదని తెలిపారు. అదేవిధంగా నేటి నుంచి జరిగే కడవెండి శ్రీ వానకొండయ్య లక్ష్మీనర్సింహస్వామి జాతరకు మండల ప్రజలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మారెడ్డి, కాడబోయిన గణేష్, ఇనుముల నాగరాజు, పాండుకృష్ణ, రవి, వెంకన్న, బోనగిరి యాకస్వామి, మండల నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా



**బచ్చన్నపేట, మార్చి24 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలోని ఎస్‌వి గార్డెన్‌లో జరిగిన బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గంధమల్ల నరేందర్ అన్న కిష్టయ్యకుమార్తె దివ్య-రాజు వివాహ వేడుకలో ఆదివారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా నూతన వధూవరులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఇర్రి రమణారెడ్డి, పాక్స్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, గంగం సతీష్‌రెడ్డి, ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి, గుర్రపు బాలరాజు, రాదా, రాజు, జిల్లాసంపదీప్ తదితరులు పాల్గొన్నారు.

## బంటు పద్మ మృతిపట్ల సీపీఐ నివాళులు



**బచ్చన్నపేట, మార్చి24 ప్రభాతవార్త :**

సీపీఐ బచ్చన్నపేట మండల కార్యదర్శి బంటు పాండు సతీమణి బంటుపద్మ అనారోగ్యంతో ఆదివారం ఆలీంపూర్ గ్రామంలో మృతిచెందారు. ఆమె మృతిపట్ల సీపీఐ జనగామ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆదిసాయన్న, మంగళంపల్లి జనార్దన్‌లు పద్మ భౌతికకాయాన్ని సందర్శించి మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. అనంతరం పాండును, కుటుంబ సభ్యు లకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. నివాళులర్పించిన వారిలో వ్యవ సాయ కార్మికసంఘం సిద్దిపేటజిల్లా అధ్యక్షులు ఈరి.భూమయ్య, బచ్చన్న పేట మండల మాజీ కార్యదర్శి ఉమ్మెంతల వెంకట్‌రెడ్డి,కార్యకర్తలు ఉన్నారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవు

**- కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**

**- లారీలు, ట్రాక్టర్లు, జేసిబి డ్రైవర్లు, ఓనర్లను హెచ్చరించిన పోలీసులు**

*కాటారం, మార్చి 24, ప్రభాతవార్త*



కాటారం సబ్ డివిజన్ పరిధిలో గల లారీలు, ట్రాక్టర్లు మరియు జెసిబి డ్రైవర్లకు ఓనర్లకు కాటారం డిఎస్పి రామోహన్ రెడ్డి గారు హెచ్చరిక జారీ చేశారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలో ఎవరేనా అక్రమంగా మరియు ఎలాంటి అను మతులు లేకుండా ఇసుకను తరలించినట్లయితే సంబంధిత వాహనం యొక్క డ్రైవర్ మరియు ఓనర్ పైన చట్టపరమైన కేసులు నమోదు చేసి అట్టి వాహనాన్ని సీజ్ చేసి కోర్టులో డిపాజిట్ చేయడం జరుగుతుందని అన్నారు. కావున ఎవరు కూడా అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా తరలించడం గాని లేదా ఇసుకని ఒక ప్రదేశంలో డంపు చేయడం గాని లేదా ఇసుకని ఒక ప్రదేశంలో డంపు చేయడం గాని చేసినట్లయితే అట్టి ప్రదేశానికి సంబంధించిన భూ యజమానిపై కూడా చట్ట ప్రకారం కేసు జరుగు తుందన్నారు. అవసరమైతే ఇలాంటి వ్యక్తులపై పిడి యాక్ట్ కూడా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. కావున కాటారం సబ్ డివిజన్ పరిధిలో గల ప్రజలందరూ సహకరించి, సరైన పద్ధతిలో ఇసుకను సద్వినియోగం చేసుకోవాలి కానీ ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయకూడదని సబ్ డివిజన్ పరిధిలో గల లారీలు, ట్రాక్టర్లు మరియు జెసిబి డ్రైవర్లకు ఓనర్లకు కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి గారు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాటారం సిఐ నాగార్జున రావు, మహాదేవపూర్ సిఐ రాజేశ్వర రావు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్, మహాదేవపూర్ ఎస్సై కొట్టె ప్రసాద్, కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ పాల్గొన్నారు.

# గల్లీ...గల్లీకో బెల్ట్ షాపు

**-పల్లెల్లో చిల్లర దుకాణంలా మద్యం దుకాణాలు**

**-ప్రజల వ్యాసనాలతో వ్యాపారం..**

**24 గంటలు మద్యం లభ్యం**

**-ఛిద్రమవుతున్న కుటుంబాలు**

*ప్రభాతవార్త-పరకాల:*

పల్లెల్లో బెల్టు షాపుల లొల్లి గల్లీగల్లీకి ఆరంభమైంది.లైసెన్స్ మద్యం దుకాణాలు ఉన్న పట్టణం,మండల కేంద్రాలతో పాటు అన్ని చోట్లా బెల్టుషాపులు తెరుచు కుంటున్నాయి.అర్ధరాత్రి దాటేవరకు కూడా కిటకిట లాడుతున్నాయి.పాన్ షాప్, కిరాణం షాపు,చివరికి చిల్లర దుకాణాలు ఇలా ఎక్కడపడితే అక్కడే మాస్ బ్రాండ్ మద్యం లభ్యమవుతోంది.కొన్ని బెల్టుషాపుల్లోనైతే ఏకంగా సిట్టింగ్లు,మద్యపానప్రియులు కోరిన వస్తువులను రేడీ చేసి అందిస్తున్నారు.మున్సిపల్ ప్రాంతంతో పాటు సిరిసిల్ల, వేములవాడ పట్టణాలతో పాటు 11 గ్రామపంచాతీలు ఉన్నాయి.పరకాలలో 9 మద్యం షాపులు ఉండగా ప్రతి గ్రామంలో సుమారు 2 నుంచి అత్యధికంగా పది బెల్టుషాపులు ఉన్న గ్రామాలు కూడా ఉన్నాయి.నిత్యం ఆయా మద్యం దుకాణాల నుంచి మద్యాన్ని తీసుకువచ్చి గ్రామాల్లో యథేచ్ఛగా అమ్ముతున్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని యువత మద్యం మత్తులో తూలుతున్నారు.రోజు చేసిన కూలీ మద్యానికే ఖర్చు చేయడంతో కుటుంబాల్లో తరుచూ గొడవలు చోటుచేసుకోవడం,అనారోగ్యం పాలవుతూ కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయి.ఒకవైపు ప్రభుత్వం గ్రామాల్లో బెల్టుషాపుల నిషేధం అంటున్నా అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడటం లేదు.తూతూమంత్రంగా బెల్టుషాపు నిర్వాహకులను అరెస్ట్ చేస్తున్నట్లు సంబంధిత ఎక్సైజ్, పోలీస్ సిబ్బంది తెలుపుతున్నారు.మద్యం దుకాణాలు దక్కించుకోవడం కోసం పోటాపోటీగా పెద్ద మొత్తంలో పెట్టిన పెట్టుబడి రాబట్టుకోవడానికి వ్యాపారులు మొదట బెల్టు షాపులపై దృష్టిసారించారు.సాధారణంగానే దుకాణం ఉన్న దగ్గరకు మద్యపాన ప్రియులు వచ్చి మద్యం కొనుగోలు చేయడం ద్వారా ఆదాయ వ్యయానికి తగ్గట్టు ఉంటుందని దూర దృష్టితో ఆలోచిస్తూ కొందరు గ్రామాలలో ఎప్పటి నుంచో బెల్టుషాపులు నిర్వహిస్తున్నారు.ఎమ్మార్పీ రేటుకు పది నుంచి 15 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు.

**మామూళ్ల మత్తులో అధికారులు...**

బెల్టుషాపులు నియంత్రించాల్సిన అధికారులు నెలనెలా వస్తున్న మామూళ్ల మత్తులో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.పట్టణాలలో మినహాయిస్తే మండలాల్లో ఉన్న మద్యం దుకాణాల అధికారులకు ఒక్కో మద్యం దుకాణం నుంచి నెలకు రూ.వేలల్లో మామూళ్లు అందినట్లు సమాచారం.ఈ సంవత్సరం ప్రారంభమైన మద్యం షాపుల నుంచి గత సంవత్సరం కంటే పెంచి ఇవ్వాలని లేని యెడల గ్రామాలలో బెల్టుషాపులు నిర్వహించు వారిని అడ్డుకుంటామని హుకుం జారీ చేసినట్లు పలువురు మద్యవం వ్యాపారులు చర్చించుకుంటున్నారు.

# ఆర్టీసీ బస్టాండ్‌పై ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం ..?

**-ఆక్రమణకు గురవుతున్న బస్టాండ్ భూమి**

**-కంట్రోలర్ లేక బస్సులు రాకపోయే**

**-సౌకర్యాలు లేక ప్రయాణికులు అవస్థలు**

**-వరంగల్ టూ డిపో డిఎంకు పట్టింపులేదా అనే ఆరోపణలు**

*మేడారం, ప్రభాతవార్త ::*



నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌పై ఆర్టీసీ పై అధికారులకు పట్టింపు లేకుండా పోయిందని విమర్శలు వస్తున్నాయి. అంతేకాకుండా 2010లో నిర్మించిన ఈ ఆర్టీసీ బస్టాండ్‌ను అధికారులు పట్టించుకోకపోవడంతో అధ్వానంగా మారిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా మండల పరిధిలోని 18 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వీటిలో గిరిజన ప్రజలు అధికంగా ఉన్నారు. బ్యాంకు రుణాల కోసం కాలేజీకు వెళ్ళే విద్యార్థులు పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు, వైద్యం కోసం వెళ్ళే గిరిజనులు నిత్యం మండల కేంద్రానికి వస్తుంటారు. బస్టాండ్‌లో త్రాగునీరు విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో చీకట్లోనే మగ్గుతూ త్రాగునీటి కోసం దాహంతో ఇబ్బంది పడుతున్నారు. ఇదిలా ఉండగా వందలాది మంది ప్రయాణికులు బస్సుల కోసం వేచి ఉంటారు. బస్సులు లోపలికి రాకపోవడంతో ప్రయాణికులు రోడ్డు పైకి వచ్చి రోడ్డుపై బస్సుల కోసం ఎదురుచూస్తుంటారు. రోడ్డు వెడల్పు లేకపోవడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. కంట్రోలర్‌ను ఏర్పాటు చేసినట్లు అయితే ఏటూరునాగారం వెళ్ళే బస్సులు హన్మకొండ వెళ్ళే బస్సులు బస్టాండ్‌లోకి వస్తాయి. అధికారుల నిర్లక్ష్యం మూలంగా కంట్రోలర్‌ను ఏర్పాటు చేయలేదు. అదేవిధంగా ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధిపై పట్టింపులేకపోవడంతో వేరే ప్రాంతాల నుంచి వలస వచ్చిన ప్రజలు బస్టాండ్ భూమిని ఆక్రమించుకుని తిష్ట వేశారనే ఆరోపణలు వస్తున్నాయి. వరంగల్ 2 డిపోకు చెందిన డీఎం నిర్లక్ష్యంతో ఉన్నారని, ఆయన చొరవ తీసుకుంటే బస్టాండ్ బాగుపడుతుందని మండల ప్రజలు అంటున్నారు.

## డాక్టర్ ఎమ్మెస్ సామేల్ ఆధ్వర్యంలో మట్టల ఆదివారం

*పోచమ్మ మైదాన్, మార్చి 24, ప్రభాతవార్త*

ఐపిసి క్రీస్తు పురం చర్చి పాస్టర్ డాక్టర్ ఎమ్మెస్ సామేల్ ఆధ్వర్యంలో మట్టల ఆదివారం సందర్భంగా 22వ డివిజన్‌లో చిన్న పిల్లలు, టీచర్లు, యవ్వనస్తులు, విశ్వాసులు సంఘపెద్దలతో కలిసి క్రీస్తు పురం వీధుల్లో హోసన్నా జయం జయం అంటూ విజయోత్సవ ర్యాలీతో ఆరాధించారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, సంఘస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు హోలీ
# పండుగ శుభాకాంక్షలు..

**- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా జిల్లా ప్రజలకు హోళీ పండుగ శుభాకాంక్షలు తెలియచేస్తూ ఆదివారం ఒక ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ.. వసంత ఋతువును స్వాగతిస్తూ జరుపుకునే హోళీ పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు హోళీ పండుగ జరుపుకునేటప్పుడు జాగ్రతలు పాటించాలని రసాయనాలతో చేసిన రంగులు వాడడం వల్ల ఆరోగ్య సంబంధమైన సమస్యలు వచ్చే అవకాశం ఉన్నదని అందువల్ల సహజ సిద్ధమైన రంగులను వాడాలని తెలిపారు. చిన్న పిల్లలు రంగులు చల్లుకునే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. (రంగోలీ ఆడిన) రంగులు చల్లుకున్న తదుపరి పిల్లలు, యువకులు చెరువులు బావులు, కాలువల్లో స్నానాలకు వెళ్లి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని, సంతోషం మాటున ప్రమాదం పొంచి ఉందని, ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు, నియంత్రణ చేయాలన్నారు. ఈ రంగుల హోళీ పండుగ వేళ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందపు రంగులు వెల్లి విరియాలని, ప్రజలందరూ ఆనందంగా, సంతోషంగా హోళీ పండుగ జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆకాంక్షించారు.

## మోదుగ పూల
# వసంత హేళి

*మొదటి పేజీ తరువాయి :*


వేడుకకు సమయమైంది.ప్రకృతితో అనుబంధం పెనవేసుకున్న రంగుల కేళి హోలి ఆడుకోవడానికి చిన్నా..పెద్ద తేడా లేకుండా సిద్ధమయ్యారు.కాగా ఆదివారం రాత్రి ఆయా గ్రామాల్లో ఘనంగా కామదహనం కార్యక్రమాన్ని నిర్వహించారు.నూతన నవధాన్యాలతో తయారు చేసిన వంటకాలను తయారు చేసుకుంటారు.ఊరి పొలిమేర వరకు వాయిద్యాల మధ్య ఊరేగిస్తూ తీసుకెళ్లారు.సంస్కృతి సంప్రదా యబద్ధంగా భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి దహనం చేశారు.

**నేడు హోలీ పండుగ...**

హోలీ ఆయారే...అంటూ రంగుల పండుగకు విస్తృత ఏర్పాట్లు చేసుకున్నారు. పట్టణంలో కొనుగోళ్ల సందడి కోసం ప్రత్యేక వస్తువుల కోసం చిన్నారులు సందడి చేశారు.సంబరాల కేళి..ఆనందాల హోలీ స్నేహితులు.. బంధువులు..ఆత్మీయులు అనురాగాలను పంచుకుంటూ.. రంగులను చల్లుకునేందుకు సమాయత్తం అయ్యారు కాముని పూర్ణిమ.. సోమవారం డివిజన్ అంతా రంగులమయం కానుంది.పండుగ కోసం అవసరమయ్యే వివిధ రంగులు చల్లుకుంటారు..కుడుకల పేర్లు.. చక్కరబెండ్లు ఒకరికొకరు పంచుకుంటారు.పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో కొనుగోళ్ల సందడి నెలకొంది.చిన్నారుల కోసం ప్రత్యేక వస్తువులు చిన్నారులు పండుగ పూజల రంగులాటల్లో మునిగి చిన్నారులు సరదాగా గడుపుతారు.ఈ రంగుల స్ప్రేయర్ల ధరలు రూ.10 నుంచి రూ.200 వరకు ఉన్నాయి.వివిధ రకాల రంగులను మార్కెట్లో విక్రయిస్తున్నారు.ముఖ్యంగా పట్టణానికి చెందిన రంగుల వ్యాపారులు పెద్ద ఎత్తున రంగుల దుకాణాలను ఏర్పాటు చేశారు.పౌడర్ రంగులు అందుబాటులో ఉన్నాయి.ధర యాభై గ్రాములకు రూ.10 నుంచి విక్రయిస్తున్నారు.చిన్నారులకు అందుబాటు ధరలో ఉండే ప్లాస్టిక్ బొమ్మల స్ప్రేయర్స్ వచ్చాయి.

**సంప్రదాయం ప్రకారం జరుపుకోవాలి...**

హోలీ పండుగను సంప్రదాయం ప్రకారం జరుపుకోవాలని,రసాయన రంగులతో జాగ్రత్తగా ఉండాలని కంటి వైద్యులు సూచిస్తున్నారు.పూర్వం సహృదయులో గులాల్ పూల రేకులు ఉపయోగించి ప్రకృతి సిద్ధమైన రంగులను వాడే వారన్నారు. కానీ నేడు పండుగ స్వరూపం మరిచి కృత్రిమ రంగులతో,రసాయనిక రంగులు,గ్రీస్, మోటార్ వాహనాల వ్యర్థ పదార్థాలైన ఆయిల్స్ ను ఉపయోగిస్తున్నారు.



# తెలంగాణను దోచుకున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం

**-వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే**

**నాయిని రాజేందర్‌రెడ్డి**

ప్రభాతవార్త/ప్రతినిధి- హన్మకొండ: అసలు తెలంగాణ ద్రోహులు మీరు, తెలంగాణను దోచుకుతిన్నది మీరు మీరు చేసిన పాపాలకు, ప్రజలకు మీరు చేసిన అన్యాయాలకు ప్రజలు మిమ్ములను రాళ్లతో కొట్టాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం నాయిని ఒక ప్రకటనలో మాట్లాడుతూ హరీశ్‌రావు జనగామ పర్యటనలో భాగంగా నువ్వు మాట్లాడిన మాటలు వింటే ప్రజలు నవ్వుకుంటున్నారు. ఇంకా మీరు ఎవరిని మభ్యపెడదామని ఈ కల్లబొల్లి మాటలు మాట్లాడుతూ తిరుగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజులు కూడా కాలేదు. అప్పుడే మాపై నిలదీస్తున్నాడు. మీరు అధికారంలో ఉండి 10 సంవత్సరాలు ఉండి. చేసింది ఎంటో చెప్పాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మూడు నెలల్లో 120మంది చనిపోయారని అంటున్నారు. చూపిస్తావ ఎవరికి ప్రాణాలు పోయినవి ఎక్కడ పోయినవో, గత ప్రభుత్వం పాలకుల వైఫల్యం వల్ల జరిగిన పాపం, మీ మరదలు కల్వకుంట్ల కవిత ఏ ఉద్యమంలో పాల్గొన్నది? ఏం సమాజ సేవ చేసిందని ధర్నాలు చేస్తారు. ప్రజలకు తెలవడం లేదా. ముందు సీసాలు అమ్ముకున్నందుకు ధర్నాలు ఉద్యమాలు చేయనుండేనా, మీరు ఇంకా అధికారంలో ఉన్నారు. అనుకుంటున్నారా? తెలంగాణలో వేల కోట్ల అప్పులు పెరిగాయంటే అది కేవలం మీ ప్రభుత్వం వల్లే. మీ ప్రభుత్వం చేసిన పాపాలకు కుటుంబం కుటుంబం జైల్లో ఉండాలి. ఏం మాట్లాడుతున్నావ్ హరీశ్‌రావు 100 రోజుల్లో ఆరు గ్యారంటీ పతకాలు అమలు కాలేదంటావా? కండ్లు ఉండి. చూడలేని కబోదిని నీవు నీ కండ్లకు



అగుపడటం లేదా మహిళలు బస్సుల్లో తిరగడం లేదా? గృహజ్యోతి, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు ఇవేమీ నీకు కనబడటం లేదా. మీ మీద మీ ప్రభుత్వం మీద నమ్మకం లేకనే ఈ రోజు మిమ్ములను ప్రజలు పక్కన పెట్టేశారున్నారు. అసలు తెలంగాణ ద్రోహులు మీరు తెలంగాణను దోచుకు తిన్నది మీరు. మీరు చేసిన పాపాలకు, ప్రజలకు మీరు చేసిన అన్యాయాలకు ప్రజలు మిమ్ములను రాళ్లతో కొట్టాలన్నారు.

# సంరక్ష సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ పరీక్షలు

వరంగల్ కలెక్టరేట్, మార్చి 24 (ప్రభాతవార్త) : సమాజంలో మారుతున్న ఆహారపు అలవాట్ల వలన తీసుకునే ఆహారంలోగానీ సరైన వ్యాయామం లేకపోవడంతో షుగర్ వ్యాధినపడే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని సంరక్ష ఆస్పత్రి ప్రముఖ వైద్యులు అన్నారు. ఆదివారం పెద్దమ్మగడ్డ నుంచి కాకతీయ యూనివర్శిటీ వెళ్లే దారిలోనే శారద స్కూల్ సమీపంలో సంరక్ష ఆస్పత్రి ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంపు ఏర్పాటు చేసి ఉచిత డయాబెటిక్ పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో ఆస్పత్రి వైస్‌చైర్మన్ డా.కాసర్ల తిరుపతిరెడినడ, మెడికల్ డైరెక్టర్,





ప్రముఖ డయాబెటిస్ స్పెషలిస్ట్, సీనియర్ ఫిజిషియన్ డాక్టర్ అజిత్ మహ్మద్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శ్రవణ్‌కుమార్, ప్రముఖ పలమోనోజిస్ట్ డాక్టర్ కె.సునీల్ పలు సూచనలు చేశారు. ఈ ఉచిత డయాబెటిక్ క్యాంపులో వారితోపాటు ముఖ్యులు షేర్ హోల్డర్లు కళ్యాడపు సురేశ్, కార్పొరేటర్ శ్రీమాన్, బి.మల్లయ్య, ఇ.రవీందర్, కె.రమేశ్, వి.లక్ష్మీనారాయణ, సురేశ్, రమేష్, విజయ్, సతీష్, సుధాకర్, అశోక్‌పాల్గొని వైద్యసేవలు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఆరోగ్యంపట్ల జాగ్రత్తలు తీసుకుని షుగర్ టెస్ట్ రెగ్యులర్‌గా చేయించుకోవాలని కోరారు. ఈ శిబిరంలో 154మంది స్త్రీ పురుషులకు ఉచితంగా వైద్యసేవలు అందించారు. అందులో 51మందికి మధుమేహం, రక్తపోటును గుర్తించి వారికి మందులు పంపిణీ చేశారు. సంరక్ష ఆస్పత్రి వారిచే వరంగల్‌లో 21చోట్ల వేర్వేరుగా ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపులు జరుగుచున్నవని, ఈ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సంరక్ష ఆస్పత్రి సిబ్బంది సురేశ్‌కుమార్, రవికిరణ్, స్వర్ణలత, సృజన్, మహేష్, రాజ్‌కుమార్, రవి, నీరజ, సుమలత, సారిక, రమాదేవి పాల్గొన్నారు.

# సైకాలజీతో విస్తృత ఉపాధి అవకాశాలు

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 24 (ప్రభాతవార్త) : సైకాలజీతో విస్తృత ఉపాధి అవకాశాలు అని కేయూ దూరవిద్య సంచాలకులు ఆచార్య వి.రామచంద్రం అన్నారు. విశ్వవిద్యాలయ దూరవిద్య 2021-23 విద్యాసంవత్సర సైకాలజీ చివరి సంవత్సరం తరగతుల ముగింపు సందర్భంగా జరిపిన ఫోటో సెషన్‌లో పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు. 21వ శతాబ్దంలో సైకాలజిస్ట్‌ల అవసరం చాలా పెరిగిందన్నారు. కేవలం వారు పనిచేసే పని ప్రాంతంలోనే కాకుండా నిత్య జీవితంలో సైకాలజీ చాలా ఉపయోగపడుతుందన్నారు. ఒత్తిడి, మానసిక ఆందోళన, ఏకాగ్రత లోపం కేవలం విద్యార్థులలోనే కాదు ప్రతీ ఒక్కరిలో ఉందన్నారు. ప్రస్తుతం సైకాలజిస్ట్‌ల కౌన్సిలింగ్ సేవలు ప్రతీ రంగంలో అవసరం ఉన్న నేపథ్యంలో విద్యార్థులకు తరగతి బోధనలతోపాటు ప్రయోగ పూర్వక ట్రైనింగ్, దానికి తగ్గట్టుగా విశ్లేషణ బోధనా జరిగిందన్నారు. ఈ రంగంలో



నిష్ణాతులచే బోధనా, ప్రాక్టికల్స్ నిర్వహించడం జరిగిందని సంచాలకులుగానే కాకుండా సైకాలజీ విభాగాధిపతిగా ఉన్న ఆచార్య రామచంద్రం తెలిపారు. ఈసందర్భంగా జరిగిన ఫోటోసెషన్‌లో విభాగ ఆచార్యులు ఆచార్య జి.రామేశ్వరం, డాక్టర్ నహేదా పర్వీన్, డాక్టర్ మాలతీ, డాక్టర్ కందలా రామయ్య,జి.అపర్ణ పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

# 28వ డివిజన్‌లో ఘనంగా హోలీ సంబరాలు

పోచమ్మ మైదాన్, మార్చి 24, ప్రభాతవార్త



హోలీ పర్వదినం సందర్భంగా వరంగల్ పిన్నవారి వీధిలో కాముని దహన కార్యక్రమం స్థానికుల కోలాహలం డప్పు చప్పుళ్ల మధ్య జరిగింది. 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో హోలీ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం డివిజన్‌లోని పిల్లలకు, స్థానికులకు హోలీ రంగులతో పాటు మిఠాయిలు పంచి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మన సంస్కృతి సాంప్రదాయాలకు పెద్ద పీట వేసే కార్పొరేట్ గందె కల్పన నవీన్ మాట్లాడుతూ దేశమంతా చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా ఈ హోలీ పండుగని మన ఆచార వ్యవహారాలను సాంప్ర దాయాలను కొనసాగించాల్సి న అవసరం ఉందని అనాదిగా వస్తున్న ఆచారా లను మనం పాటించినపుడు భావి తరాలు పురోభివృద్ధి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫలని సేవాదళ్ అధ్యక్షుడు బొడ్ల రవీంద్రనాథ్, శ్రీనాథ్, రాధే శ్యాం, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద వాహనాలపై నిఘా ఉంచండి

**-బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే**

వరంగల్ కార్పోరేషన్, మార్చి 24 (ప్రభాతవార్త) : అనుమానాస్పద వాహనాలపై నిఘా ఉంచాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే అధికారులను ఆదేశించారు. ఆదివారం వరంగల్ (తూర్పు) పరిధిలోని ఎంజీఎం కూడలి అన్‌లిమిటెడ్ వద్దగల ఎస్ఎస్‌టీ చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీచేసి సమర్ధవంత నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఏఆర్‌ఓ మాట్లాడుతూ ఎస్ఎస్‌టి బృందాలు సమర్ధవంతంగా నిబద్ధతతో విధులు నిర్వహించాలని, ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలను పక్కాగా పాటించాలని, ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, డబ్బు, మద్యం, ఇతర వస్తువుల తరలింపుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం నిర్వహిస్తున్న రిజిష్టర్‌ను కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌టీ టీమ్ ముఖ్య అధికారి శ్రీనివాస్‌రెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు.



# రేవూరి నివాసానికి చీమల బారు

సంగెం,మార్చి24, (ప్రభాతవార్త):- తెలంగాణ రాష్ట్రంలో గత 10 సంవత్సరాలు టిఆర్ఎస్ కుటుంబ పాలనలో విసుక్కు చెందిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకే తెలంగాణలో ఈ సారి పట్టం కట్టారు. ఈ దెబ్బతో కుదేలైన బీఆర్ఎస్ పార్టీ జీర్ణించుకోలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్న ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రతీ జిల్లాలోని నియోజకవర్గాలవారిగా,మండలాల్లోని గ్రామాల వారిగా క్రింది స్థాయి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల నుండి జిల్లా స్థాయి నాయకుల వరకు కాంగ్రెస్ పార్టీలోకి పరంపరంగా చీమల బారులాగా వలసలు కొనసాగుతున్న నేపథ్యంలో అదే మాదిరిగా పరకాల నియోజకవర్గంలోని అన్ని మండలాల గ్రామ స్థాయి నుండి బీఆర్ఎస్ పార్టీకి చెందిన బూత్ స్థాయి మొదలుకొని మాజీ సర్పంచులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు వారి వారి క్యాడర్‌తో సహ కాంగ్రెస్ పార్టీలో చేరడానికి మంత్రి కొండా సురేఖా మురళి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నివాసాలకు చీమల బారులుగా లైన్ కట్టడానికి సర్వం సిద్ధంగా ఉన్నారు.



వరంగల్, హన్మకొండ జిల్లా నుండి మంత్రి కొండా సురేఖా మురళి నివాసానికి పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నివాసానికి చీమల బారులాగా లైన్ కట్టుటకు సర్వం సిద్ధముగా ఉన్నారు. ఇది ఇలా ఉంటే త్వరలో సంగెం మండల ఎంపీపీ తమ అనుచర వర్గంతో ఎమ్మెలేన సమక్షములో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవాటికి సంసిద్ధంగా ఉన్నారు. ఇదే విధంగా పరికా నియోజకవర్గంలో ఇక బీఆర్ఎస్ పార్టీ ఆనవాల్లు కనుమరుగు అయ్యే అవకాశం లేకపోలేదు. మళ్లీ తిరిగి నియోజకవర్గంలో నాటిక కాంగ్రెస్ పూర్వ వైభవము సంతరించుకొని కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా మారే అవాకాశాలు మిండుగా ఉన్నాయి. ఆదివారం రోజున సంగెం మండల పరిధిలోని కుంటపల్లి గ్రామానికి చెందిన 50 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసానికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీలో చేరి కండువలు కప్పి రేవూరి ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.




## మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌రావుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే



పాలకుర్తి, మార్చి24 ప్రభాతవార్త :
పాలకుర్తి మండలకేంద్రానికి చెందిన అప్పటి చెన్నూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.సుధాకర్‌రావు దశదిన కర్మకు ఆదివారం ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్‌రామచంద్రునాయక్, పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.యశ్విని‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరాజేందర్‌రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలువల్లి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాటోతు నెహ్రూనాయక్, కొడకండ్ల మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన దుర్గామాత ఉత్సవాలు

రఘునాథపల్లి, మార్చి24 ప్రభాతవార్త :
మండలంలోని రామచంద్రగూడెంలో రెండురోజుల పాటు నిర్వహించిన దుర్గామాత ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. శనివారం అర్ధరాత్రి దాటాక దుర్గామాతకు గ్రామస్తులు ఊరుమ్మడిగా డప్పుచప్పుళ్ళ, శివసత్తుల పూనకాలతో ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించారు. తెల్లవారేదాక ఆలయం వద్ద డబ్బులోళ్లు చెప్పిన కథలు అందరిని ఆకట్టుకున్నాయి. ఆదివారం ఉదయం డుబ్బులోళ్లు ఆలయం వద్ద గావుపట్టడంతో గ్రామస్తులు కోళ్ళు, యాటలు బలిచ్చారు. మధ్యాహ్నం దుర్గామాతకు ప్రతి ఇంటినుంచి మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఒడిబియ్యం పోసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. పాడిపంటలు చల్లంగా ఉండాలని దేవతను వేడుకున్నారు. జనం భారీగా రావడంతో ప్రధాన రహదారి జనంతో నిండింది. ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఏ ఇంటా చూసినా 20నుంచి 30మంది బంధువులతో సందడి నెలకొంది. మాజీ సర్పంచ్ పయ్యావుల లావణ్యకుమార్ దుర్గామాతకు ప్రత్యేకపూజలు చేశారు. ఆధ్యాత్మికతతో ప్రతీ ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలన్నారు. నిర్వాహకులు పాల్గొన్నారు.

## కేశిరెడ్డిపల్లిలో బీరప్ప పండుగ లగ్నపత్రిక ముహూర్తం ఖరారు

బచ్చన్నపేట, మార్చి24 ప్రభాతవార్త :
వచ్చేనెల ఏప్రిల్ 29వ తేదీన బచ్చన్నపేట మండలంలోని కేశిరెడ్డిపల్లి గ్రామంలో బీరప్ప పండుగ ఉంటుందని గ్రామ కురుమసంఘం పెద్దలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఆదివారం నుంచి వచ్చేనెలలో జరిగే బీరప్ప పండుగ కోసం జల్లి కడవలతో పాలు, నీళ్లు, నెయ్యి పోయించుట జరిగిందని, అదేవిధంగా బీరప్ప కామరతి లగ్నం నిర్వహించడంతోపాటు లగ్నపత్రిక రాయడం జరిగిందని తెలిపారు. దీనికి అందరు కురుమ సభ్యులు అంగీకరించిన తరువాతనే పెండ్లి నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలోజక్కుల పెద్దమనిషి కనకయ్య, సిమ్మ నరసింహులు, కొల్లె మల్లయ్య, జక్కుల అయ్యాలం, రాజయ్య, ఎల్లయ్య, లక్ష్మణ్, పరుశరాములు, గిరి, భీరయ్య, రాములు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ సుధాకర్‌రావుకు ప్రజాజీవితంలో ప్రత్యేకస్థానం

ఎమ్మెల్యే హరీష్‌రావు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
ప్రజాజీవితంలో డాక్టర్‌గా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌రావు తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని మాజీమంత్రి, ఎమ్మెల్యే టి.హరీష్‌రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండలంలో వడ్డేకొత్తపల్లి గ్రామంలో పూర్వ చెన్నూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్‌రావు సంతాపసభ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు హరీష్‌రావు, కడియంశ్రీహరి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్, మాజీ ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్‌రెడ్డి తరలివెళ్లారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలువల్లి నివాళులర్పించారు. అనంతరం మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు మాట్లాడుతూ డాక్టర్ సుధాకర్‌రావుతోఉద్యమంలో ప్రభుత్వంలో చాలారోజులు కలిసి పనిచేసిన అనుభవం ఉందన్నారు. సుధాకర్‌రావు చాలా మృదుస్వభావి అని, ఎంతో మంచి మనసున్న వ్యక్తి అని, అలాంటి వ్యక్తులను రాజకీయాల్లో చాలా అరుదుగా చూస్తుంటామన్నారు. ఆయన తన నియోజకవర్గానికి సేవ చేయాలని నిత్యం తపన పడుతుండేవాడని, తనకోసం తక్కువగా ఆలోచించే వారన్నారు. ప్రజాజీవితంలో డాక్టర్‌గాను తనకంటూ ఒక ప్రత్యేకస్థానం సంపదించుకున్నారని, రాష్ట్రంలో ఎండోక్రైనాలజీలో మొట్టమొదటి డాక్టరైన సుధాకర్‌రావు ఎంతోమంది ప్రాణాలు కాపాడారన్నారు. రాజకీయాల్లో ఉన్నా వైద్యవృత్తిని ఎప్పుడూ వదిలిపెట్టలేదన్నారు. ఆయన సేవలను అంకితభావాన్ని గుర్తించి కేసీఆర్ ప్రత్యేక జీవో ద్వారా ఆరోగ్యశ్రీ ట్రస్టు ఛైర్మన్‌గా ఆయనను నియమించారన్నారు. సుధాకర్‌రావు ఇంత త్వరగా మనకు దూరం అవుతారని అనుకోలేదని, ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని కోరారు. పాలకుర్తిలో సుధాకర్‌రావు కాంస్యవిగ్రహం ఏర్పాటుకు ఈ ప్రాంత నాయకులు కృషి చేయాలని తెలిపారు.



# రైతులను విస్మరించిన ప్రభుత్వం

### హామీలకే పరిమితమైన కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎండిన పంటలను పరిశీలించి రైతులను ఓదార్చిన ఎమ్మెల్యే హరీష్‌రావు

దేవరుప్పుల, మార్చి24 ప్రభాతవార్త :
రైతులను తక్షణమే ఆదుకునే చర్యలను ప్రభుత్వం చేపట్టాలని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు డిమాండ్ చేశారు. దేవరుప్పుల మండలంలోని ధరావత్ తండా గ్రామ పరిధిలోని ఎండిన వరిపంటలను పరిశీలించి నష్టపోయిన రైతులను ఓదార్చారు. రైతాంగానికి సాగునీరు అందించాలని, రాజకీయాలు కాకుండా రైతు ప్రయోజనాలపై దృష్టిసారించాలని కోరారు. దేవాదుల వల్ల నీరు తీసుకవచ్చి రైతులకు మేలు చేసే ఉద్దేశం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని, అధికారం రాకముందు రాష్ట్ర ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి అధికారం వచ్చాక రైతన్నలకు మొండిచేయి చూపించారని, కాలువలు రాకపోవడంతో వలన నీళ్ల లేక కొత్తబోర్లు వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, వేసిన బోర్లు కూడా పడక రైతులు అప్పులపాలయ్యామని, రైతుబంధు కూడా పడడం లేదని రైతులు మొరపెట్టుకుంటున్నారని దీంతో రైతులపైన ఆర్థికభారం పడుతుందన్నారు. బీఆర్ఎస్ పది సంవత్సరాల ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరిపాలనలో సాగునీరు పుష్కలంగా అందిందని, పంటలు సమృద్ధిగా పండించామని, ఆరుగాలం శ్రమించి వరిపంట సాగుచేస్తున్న అన్నదాతల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. పండించిన పంటకు బోనస్ కింద ఎకరానికి రూ.500 చెల్లించాలని, ఎండిన పంటకు ఎకరానికి రూ.25వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్‌చేశారు. ఆందోళనలో ఉన్న రైతుల సమస్యలను పరిష్కరించకుంటే పోరాటానికి సిద్ధమవుతామన్నారు. సచివాలయం ముట్టడికి కూడా బీఆర్ఎస్‌పార్టీ సిద్ధంగా రైతుల పక్షాన ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ నాయకులు వల్లా సుందర్‌రాంరెడ్డి, దయాకర్‌గౌడ్, ఏల సోమసుందర్, నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.





## రఘుపతి మృతికి కారకులైన రెవెన్యూ అధికారులను సస్పెండ్‌చేయాలి

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బచ్చన్నపేట, మార్చి24 ప్రభాతవార్త :
రఘుపతి మృతికి కారణమైన రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలని తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వాలని వెంటనే భూమిని పట్టా ఎక్కించాలని, లేనియెడల గ్రామం, మండల ప్రజలందరితో కలిసి తహసీల్దార్ కార్యాలయం ముట్టడిచేస్తామని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం బచ్చన్నపేట మండలం పడమటికేశ్వాపూర్ గ్రామానికి చెందిన కొమ్మూట రఘుపతి కుటుంబాన్ని పరామర్శించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ కొమ్మూట రఘుపతి అనే రైతు దురదృష్టవశాత్తు ఉరివేసుకుని మృతిచెందడం చాలా బాధాకరమన్నారు. భూమికిర్దులు రఘుపతి పేరున ఎక్కకపోవడంతో చివరికి రెవెన్యూ అధికారులకు డబ్బులు ఇచ్చి 18నెలలు దాటినా కూడా ఆ భూమి ఎక్కడం వీలుకాదని చెప్పడంతో తీవ్ర మనస్థాపం చెందాడని, ప్రభుత్వం మారినా కూడా మరిన్ని డబ్బులు ఎక్కువ ఇవ్వాలని అధికారులు డిమాండ్ చేయడం అధికారులకు ఒక విచనవలవిడి తనంగా మారిందని, ప్రజలను, రైతులను ఆదుకోవడానికి గత ప్రభుత్వం ధరణిని తీసుకవచ్చి దాదాపు 95శాతం మంది రైతులు ఉపయోగపడేలా చేసిందని, ఎక్కడైతే సమసనయలు ఉన్నాయో వాటిని తొలగించడం కోసం ఈ ప్రభుత్వాలు చూడాలే తప్ప ఒకరిమీద ఒకరు నెపం పెట్టి గత ప్రభుత్వాలు చేయలేదని చెప్పడం సరికాదన్నారు. ఎక్కడ సమస్యలున్నా పరిష్కారం చేయడానికి ఒక రెవెన్యూ సదస్సు పెడతాం అన్నారు. అందులో భాగంగా రోజుకో స్టేట్‌మెంట్ కూడా ఇస్తున్నారని ఇప్పటికి వందరోజులు గడిచాయని ప్రకటనలకే పరిమితమయ్యారన్నారు. కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్‌లకు విధులను పంచి రైతుల పరిష్కారంకు కృషిచేస్తున్నామన్నారు. కానీ ఎందుకు పేద రైతు భూమి తనకు ఎక్కలేదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరులక్షలు డబ్బులు వసూలు చేయడమే కాకుండా మరిన్ని డబ్బులు కావాలని రెవెన్యూ అధికారుల వేధింపులకు గురిచేయడంతోనే రఘుపతి ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. రెవెన్యూ అధికారులు రఘుపతి దగ్గర తీసుకున్న డబ్బులు వెంటనే ఇవ్వాలని, ఆయన పేరుమీద పట్టా ఎక్కించాలని, రఘుపతి మృతికి కారణమైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. లేనియెడల ప్రజలందరితో కలిసి తహసీల్దార్ కార్యాలయం ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో రమణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బెల్లయ్య నాయక్‌ను కలిసిన గిరిజన నాయకులు

రఘునాథపల్లి, మార్చి24 ప్రభాతవార్త :
గిరిజన కార్పోరేషన్ ఛైర్మన్‌గా నియామకమైన బెల్లయ్య నాయక్‌ను మండలంలోని గిరిజన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు, మేకలగట్టు ఎంపీటీసీ బానోతు భిక్షపతినాయక్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో బెల్లయ్యనాయక్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు, శాలువాలతో అభినందించారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు ధరావత్ కిషన్, ధరావత్ గణేషనాయక్ పాల్గొన్నారు.



# మతోన్మాద అవినీతి పాలకులను ఎండగట్టాలి

**-ఎంసిపిఐ(యు) జిల్లా**

**కార్యదర్శి పెద్దారపు రమేష్**

నర్సంపేట, మార్చి 24, (ప్రభాతవార్త)



మతోన్మాద అవినీతి పార్టీలను ఎండగట్టి ఎన్నికల హామీలను విస్మరిస్తున్న పాలకుల మెడలు వంచి,ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలే ఏకైక ప్రత్యామ్నాయమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఆదివారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ(ఐక్య) నర్సంపేట డివిజన్ కమిటీ సమావేశం పార్టీ డివిజన్ నాయకుడు కామ్రేడ్ సింగతి మల్లికార్జున్ అధ్యక్షతన నర్సంపేటలోని స్థానిక ఓంకార్ భవన్లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేషన మాట్లాడుతూ ఓట్లు సీట్లు అధికారం దక్కించుకోవడానికి అనేక హామీలు, ఇచ్చి గద్దెనెక్కాక ఆచరణలో విస్మరిస్తున్నారని ఈ క్రమంలో బిజెపి మోడి ప్రభుత్వం ప్రతి పేదవాడి అకౌంట్లో 15లక్షల రూపాయలు వేస్తామని ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని రైతులు పండించిన పంటకు గిట్టుబాటు దర కల్పిస్తామని కార్మిక హక్కులు రక్షిస్తామని అనేక హామీలు ఇచ్చి నేటికి అమలు చేయకపోగా ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని మతం పేరుతో మూఢత్వం నింపి కార్పొరేట్ శక్తులకు దాసోహం అయ్యారని ఆరోపించారు. మళ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు గతంలో అమలు చేయని హామీల గురించి ప్రస్తావించకుండా తప్పుడు పద్ధతిలో ప్రయత్నిస్తున్నారని ప్రజలు గమనించాలని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయని ఏ పార్టీనైనా గద్దె దించాల్సిందేనని పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన పోరాడి ప్రశ్నించే గొంతుకలకు అండగా నిలిచి ఎంసిపిఐ(యు), బిఎల్ఎఫ్ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని పిలుపు నిచ్చారు. నర్సంపేట పట్టణంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారిందని స్లమ్ ఏరియాల్లో సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయని పేదలు నివసించే కాలనీల అభివృద్ధికి ప్రత్యేక నిదులు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, నాగెల్లి కొమురయ్య, వంగల రాగసుధ డివిజన్ కార్యదర్శి మహమ్మద్, రాజాసాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు కొట్టె సదానందం, కలకోట్ల యాదగిరి, జన్ను రమేష్, దామ సాంబయ్య, గాజుల వెంకటయ్య, మార్త నాగరాజు, బుడిమె సురేందర్, అలీసాబ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ఏసీపీ కిరణ్‌కుమార్‌ని కలిసిన ఎంఎస్‌పి పార్టీ నాయకులు

నర్సంపేట, మార్చి 24, (ప్రభాతవార్త)



మహాజన ఉద్యమ జైభీమ్‌లతో నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్‌ని ఎంఎస్‌పి పార్టీ ప్రజా సంఘాల ప్రతినిధి బృందం నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఏసీపీని కలిసిన వారిలో దళితరత్న కల్లెపెల్లి ప్రణయ్‌దీప్, మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు తడుగుల విజయ్, మహాజన సోషలిస్టు పార్టీ నర్సంపేట నియోజకవర్గం కో కన్వీనర్ అందె రవి, డీబీఆర్పి జాతీయ అధ్యక్షులు బోయ నారాయణ, జంబో మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో పాటు శాలువాతో అభినందించారు. ఈ కార్యక్రమంలో దామెర సుధాకర్, కాగితాల శ్రీనివాస్‌చారి తదితరులు ఉన్నారు.

## కొవ్వొత్తుల కరెంట్ ఆదా కార్యక్రమం


నర్సంపేట, మార్చి 24, (ప్రభాతవార్త)



శుక్రవారం రాత్రి 8.35 గంటలకు స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య వినియోగదారుల సంఘం ప్రభుత్వ అటవీశాఖ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన ఎర్త్ అవర్ డేను అందరూ కొవ్వొత్తులు వెలిగించి కరెంట్ ఆదా గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిసిఐసి అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ కరెంటు తయారీకి ఉపయోగించే భూమి నుండి వచ్చే పునరుత్పత్తి కానీ శిలాజ ఇంధనాలు అయిన బొగ్గు,పెట్రోలియం,సహజవాయువులు మండిస్తేనే థర్మల్ విద్యుత్ తయారవుతుందని అన్నారు.ఇలా మండించడం వల్ల వెలువడే విషవాయువులు కర్బనవుద్దారాలు జీవజాతులకే కాక భూమి కలుషితం,వేడెక్కడం జరుగుతుంది.ఈ విధంగా వెలువడే వాయువులలో మిథేన్ కార్బన్డయాక్సైడ్ మొదలైన గ్రీన్ హౌస్ వాయువులతో ఓజోన్ పొర దెబ్బతినడం,ఆమ్లవర్షాలు పడడం,అతివృష్టి అనావృష్టి మొదలైన ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడి మానవులతో సహ సకల జీవుల మనుగడకు ముప్పు ఏర్పడుతుంది.కాబట్టి ఇంతటి విధ్వంసాలకు కారణమైన కరెంటును ఎంత తక్కువ వాడితే అంత ఆదా జరిగి,అటు పునరుత్పత్తి కానీ శిలాజ ఇంధనాలు విలుప్తం(మాయమై పోకుండా) కాకుండా రాబోయే తరాలకు కాపాడి,సోలార్ విద్యుత్తు,పవన విద్యుత్ ప్రోత్సాహకాలతో ప్రకృతి సహజత్వంతో ఖర్చులు లేకుండా వ్యాధులు రాకుండా ఉండడానికి రోజుకు ఒక గంట అయినా కరెంటును ఆదా చేయాలని ప్రజలను ప్రభుత్వాన్ని కోరినారు.బెజ్జంకి ప్రభాకర్, కోట డేవిడ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాలను ప్రభుత్వమే చిత్తశుద్ధితో నిర్వహించి ప్రజలను చైతన్యం చేయాలనీ కరెంట్ ఆదా చేయాలని కోరారు.కరెంట్ రాగానే పుడమి తల్లికే గాక ప్రభుత్వాలు ఖర్చులు తగ్గించడం వ్యాధులు రాకుండా భూములు సారవంతంగా ఉండడం జరుగుతుంది కాబట్టి ప్రభుత్వాలు వెంటనే సోలార్, పవన విద్యుత్కు ప్రోత్సాహకాలను ప్రకటించి కరెంటు ఆదా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ఇంకా ఈ కొవ్వొత్తుల కరెంటు ఆదా కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది, యువజన సంఘాలు స్వచ్ఛంధ సంఘాలు, వినియోగదారుల సంఘాలు పాల్గొన్నారు.

## పంచవింశతి ప్రతిష్టాపన

నర్సంపేట, మార్చి 24, (ప్రభాతవార్త)



పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో నేడు పంచవింశతి 25వ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ తెలిపారు. అయ్యప్ప దేవాలయంలో మూల విరాట్, పరివార దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టాపన జరిగి 24 వసంతాలు పూర్తి చేసుకొని 25వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలకు భక్తులందరు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## భక్తి శ్రద్ధలతో మట్టల పండుగ వేడుకలు

చెన్నారావుపేట, మార్చి 24, (ప్రభాతవార్త)



మట్టల ఆదివారం వేడుకలను క్రైస్తవ సోదరులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు మండల కేంద్రంలో గల యోహాను పరిశుద్ధ ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేపట్టారు. అనంతరం భక్తులు తీసుకువచ్చిన పూలతో అలంకరించిన ఈతమట్టలను పట్టుకొని మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. రోడ్డు పొడవునా యేసుప్రభును స్మరించుకుంటూ పాటలు ఆలపించారు. అనంతరం మందిరంలో ప్రార్థనలు నిర్వహించారు. భక్తులకు ఫాస్టర్ రెవ.ఇ.సహోదర్ వర్తమాన్నాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మగారు స్వప్న, వరంగల్ గ్రూప్ సెక్రెటరీ ఆకుల ఆశోక్, పాస్ట్రేట్ సెక్రెటరి గోపు శ్రీనివాస్‌రెడ్డి, పాస్ట్రేట్ ట్రెజరర్ బండారు బిక్షపతి, గట్ల రవీందర్, గట్ల హనుక్, రమేష్, గట్ల ప్రీతం, శంకేసి రంజిత్‌కుమార్, జన్ను రవి, పెద్దల శ్రీనివాస్, ముదురుకోళ్ల సాంబయ్య, పందెం అనిల్, గాండ్ల మంజుల, సిస్టర్ స్వరూప రాణి, అకుల సుహాసిని, గోపు జ్యోతి, మర్రి నర్మద, స్వప్న, హేమలత హాసిని తదితరులు పాల్గొన్నారు.

## నేటియువతకు ఆదర్శం భగత్‌సింగ్, రాజ్‌గురుసుఖదేవ్

నల్లబెల్లి, మార్చి 24, (ప్రభాతవార్త)



నేటి యువతకు ఆదర్శం స్వాతంత్ర్య సమరయోదులు రాజ్‌గురు సుఖదేవ్ భగత్‌సింగ్‌లని కడియాల మనోహర్ పేర్కొన్నారు. మండలంలోని రుద్రగూడెం గ్రామంలో గత రెండు రోజులుగా భగత్ సింగ్ రాజ్‌గురుసుఖదేవ్(93)వ వర్ధంతి వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించి ఆ మహానుభావుల చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ నాటి స్వాతంత్ర్య ఉద్యమంలో రాజకీయాలకు అతీతంగా నా దేశం నా హక్కు అని ప్రాణ త్యాగం చేసిన మహనీయుల్లో భగత్‌సింగ్ రాజ్‌గురుసుఖదేవ్‌లతో పాటు మరెందరో ఉన్నారని వారి ఆశయ సాధన కోసం నేటి యువత ముందుకు సాగాలని ఆయన కోరారు. ఇస్లావత్ రవి, కే.పాల్‌మూర్తి, నూటెంకి సూరయ్య, శివాజీ, కుమార్, మధు, చింటు, క్రిష్ణస్వామి, ఉపేంద్ర, చందర్‌రావు, నగేష్, కిరణ్‌తో పాటు గ్రామస్తులు సుమారు 50మంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో ప్రైవేటు వ్యక్తుల పైపుల నిర్మాణం

**-పట్టించుకోని అధికారులు**

నర్సంపేట, మార్చి 24, (ప్రభాతవార్త)

నర్సంపేట పట్టణ శివారు కాకతీయనగర్ ప్రధాన రహదారికి అనుకొని ప్రభుత్వ భూమిలో కొంత మంది ప్రైవేటు వ్యక్తులు దర్జాగా పైపులు వేస్తున్నప్పటికి సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు బాహాటంగా వినవస్తున్నాయి. కాకతీయ నగర్ సర్వే నెంబర్ 601లో ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమిని ఆనుకొని కొంత మంది ప్రైవేటు వ్యక్తులు భూమిని కొనుగోలు చేసి అందులోకి దారిని నిర్మించడం కోసం ఎంచక్క ప్రభుత్వ భూమిలో పైపులు వేస్తున్నారు. పట్టణంలోని నెక్కొండ రోడ్డు ఏరియా నుండి వర్షపు నీరు కాకతీయనగర్ సమీపంలో ఉన్న వాగులోకి ప్రవహిస్తుంది. ఈ వర్షపు నీరంతా ప్రవాహ రూపంలో వెళ్లడం వల్ల ఎక్కడ నీరు నిల్ల ఉండదు. ఇప్పుడు ఆ పైపులు కనుక వేస్తే నీరు నిల్వ ఉండి ఆ పక్కనే నిరుపేదలు వేసుకున్న గుడిసెల్లోకి పోయే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పైపులు వేయడాన్ని అడ్డుకోవాలని గుడిసె వాసులు కోరుతున్నారు. భూమిలేని నిరుపేదలు నివాసం కోసం ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తే ఆ వెంటనే స్పందించి అడ్డుకునే అధికారులు రియల్టర్లు మాత్రం ఇష్టారాజ్యాంగా కబ్జాలకు పాల్పడుతుంటే అడ్డుకోక పోవడంలో ఉన్న ఆంతర్యం ఏమిటని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అనుమతి లేకుండా వేస్తున్న పైపులను వెంటనే తొలగించి తమకు న్యాయం చేయాలని గుడిసెవాసులు కోరుతున్నారు.



జయశంకర్ వార్త

# కొడవటంచ జాతరకు వేళాయె

**- చిన్న రథంపై ఊరేగిన నరసింహస్వామి**

**- నేటి నుంచి లక్ష్మి నరసింహస్వామి జాతర ఉత్సవాలు**

*రేగొండ, మార్చి 24, ప్రభాతవార్త*

మండలంలోని కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో





భాగంగా హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని మూడు రోజులపాటు జాతర సందర్భంగా ఆలయంలో అన్ని సౌకర్యాలను ఆలయ కమిటీ ఏర్పాటు చేసింది. లక్ష్మీనరసింహస్వామి జాతరకు సర్వం సిద్ధం చేశారు. జాతరలో లైటింగ్, ప్రత్యేక క్యూలైన్ లను, చలువ పందిర్లను ఏర్పాటు చేశారు. పోలీస్ కంట్రోల్ రూమ్, చలివేంద్రం. ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. తాగునీటి వసతి కోసం బోర్లను, వాటర్ ట్యాంక్‌లను ఏర్పాటు చేసినట్లు జాతర చైర్మన్ ముల్కనూరు బిక్షపతి తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక మరుగుదొడ్లను, తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేసినట్లు జాతరలో దుమ్ముధూళి లేకుండా ఎప్పటికప్పుడు వాటర్ క్యూరింగ్ చేసినట్లు తెలిపారు. హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం జాతర వేడుకలు ప్రారంభం కానున్నాయి. సోమవారం సాయంత్రం లక్ష్మీ నరసింహస్వామి పెద్ద రథోత్స వంపై ఊరేగను న్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేయనున్నట్లు పూజారులు తెలిపారు. మండలంలోని జోగయ్యపల్లి గ్రామంలోని కనుకుంట్ల వారి వంశీయులు స్వామివారి పాదాలను ప్రత్యేక ఆలయానికి తీసుకురానున్నారు. చుట్టుపక్కల గ్రామాల భక్తులు తమ కోరికలు నెరవేరాలని ప్రభబండను జాతరకు తీసుకువస్తారు. ఏనుగు, గుర్రం, మేక వంటి ఆకారం కలిగిన ఈ ప్రభ బండ్లు జాతరలో ఆకర్షణీయంగా నిలుస్తాయి. మంగళవారం యధావిధిగా జాతర కార్యక్రమాలు జరుగుతాయి. బుధవారం స్వామివారికి బలిహరణములు, ప్రత్యేక పూజలు నిర్వహించి, రాత్రి నాగ బలి కార్యక్రమాన్ని నిర్వహించడంతో జాతర ముగుస్తుంది. చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్, రేగొండ ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో జాతరలో ట్రాఫిక్ సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. జాతరకు వచ్చే వాహనాలు ఎక్కడ నిలిపివేయాలి. ఏ దారి గుండా ఆలయానికి చేరుకోవాలి, ఏ దారి గుండా ఏ ప్రాంతాలకు వెళ్లేవారు బయటకు వెళ్లాలి అని మ్యాప్ తయారు చేశారు. ఈ మ్యాప్ ను సోషల్ మీడియా ద్వారా భక్తులకు చేరే విధంగా ఏర్పాటు చేశారు. జాతర ప్రాంగణంలో వరహదారుల గుండా ఈ మ్యాపు కు సంబంధించిన పోస్టర్లను ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే భక్తులు పోలీసులకు సహకరించాలని తెలిపారు. -- చిన్న రథంపై ఊరేగిన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం



లక్ష్మీనరసింహస్వామి కి ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని చిన్న రథంపై ప్రత్యేక అలంకరణ చేసి ఆలయ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. హనుమంత సేవపై స్వామివారికి ఊరేగింపు చేశారు. రాత్రి దోపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆదమరిస్తే అంతే సంగతి

**- నడిరోడ్డు పైన బయటకు తేలిన ఇనుప చువ్వలు**

**- చూచి పట్టించుకోని అధికారులు**

*మల్హర్ రావు, మార్చి 24, ప్రభాతవార్త*

మండలంలోని చిన్నతూండ్ల గ్రామపంచాయతీ పరిధిలో గల ఎస్సీ ఎస్టీ కాలనీలో మురికి నీటి కోసం వేసిన సిమెంట్ పైపు పగిలి అందులో నుంచి ఇనుప చువ్వలు బయటకి రావడంలో ఆ రోడ్డు మీద ప్రయాణించే వాహనదారులకు,



కాలనీలోని ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. కాలనీలో ఉండే తెలిచి తెలియని వయసులోని చిన్నపిల్లలు అటువైపు వెళ్తే ఇప్పుడే ప్రమాదం జరుగుతుందని తల్లిదండ్రులు భయంతో వణికి పోతు న్నారు. నడిరోడ్డుపై ఇంత పెద్ద గుంత ఉంటుందని ఊహించని కొత్తగా వచ్చిన ఇద్దరూ వాహన దారులు అదుపుతప్పి కింద పడిపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డును మరమ్మతు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# కాళేశ్వర ఆలయానికి సామాగ్రి అందజేత

**- ఎన్ టి పి సి సంస్థకు కృతజ్ఞతలు తెలిపిన ఆలయ సిబ్బంది**

*కాళేశ్వరం, మార్చి 24, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయానికి భక్తుల సౌకర్యార్థం ఎన్టిపిసి వారు సిఎస్ఆర్ నిధులతో ఆదివారం రోజున ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు ఆధ్వర్యంలో సుమారు నాలుగు లక్షల విలువగల 50 ఎల్ఈడి లైట్స్ 50 ఫ్యాన్లు 50 డస్ట్ బిన్స్ దేవస్థాన సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్ కు అందజేశారు.

**- స్వామి వారిని దర్శించుకున్న ఎన్టిపిసి యాజమాన్యం**

ఆలయానికి సామాగ్రి అందజేసిన ఎన్టిపిసి



యాజమాన్యానికి ఆలయ సిబ్బంది శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో అభిషేక కార్యక్రమం చేయించి పార్వతి అమ్మవారి ఆలయంలో వేదపండితులు అర్చకులు స్వామి వారి శేష వస్త్రాములతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

**- ఎన్టిపిసి సంస్థకు కృతజ్ఞతలు తెలిపిన ఆలయ సిబ్బంది**

ముందు నుండి శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయా అభివృద్ధికి కృషి చేస్తూవస్తున్న ఎన్టిపిసి సంస్థ వారికి భక్తుల సౌకర్యం కొరకు ముందు ముందు మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. సానుకులంగా స్పందించిన ఎన్టిపిసి అధికారులకు ఆలయ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ ప్రశాంత్, ఆదేశ్ పాండే, రవి సభావత్, వేముగంటి యుగేందర్ రావు, అరెపల్లి సత్యనారాయణ గౌడ్, విలాస్ రావు, చీమల సందీప్, లేతకరి రాజబాపు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో హోలీ వేడుకలు జరుపుకోవాలి

**-టేకుమట్ల ఎస్సై గోగికారి ప్రసాద్**

*టేకుమట్ల, మార్చి 24, ప్రభాతవార్త*



హోలీ వేడుకలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని టేకుమట్ల ఎస్సై గోగికారి ప్రసాద్ ఆదివారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మటా ్లడుతూ రంగుల కేలి హోలీ సందర్భంగా యువత మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మద్యం మత్తులో అత్యుత్సాహం ప్రదర్శిస్తూ వాహనాలు నడపడం ద్వారా అనర్థాలకు దారి తీస్తుందని టేకుమట్ల ఎస్సై ప్రసాద్ అన్నారు.

# కోర్టు జడ్జిమెంట్‌ను దిక్కరిస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలి

**ఎస్వీసీ మేనేజర్ చల్ల జితేందర్‌రెడ్డి**

*టేకుమట్ల, మార్చి 24, ప్రభాతవార్త*

మండలంలోని రాఘవపూర్ శివారులోని భూమిని విక్రయించిన వ్యక్తి రిజిస్టేషన్ చేయకుండా కోర్టు జడ్జిమెంట్‌ను సైతం దిక్కరిస్తున్న వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని ఎస్వీసి సంస్థ మేనేజర్ చల్ల జితేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశ ంలో ఆయన మాట్లాడుతూ 2017లో రాఘవపూర్ శివారులోని సర్వే నెంబర్ 445లో గల 7ఎకరాల 35 గుంటల గుట్ట భూమిని రాఘవపూర్ గ్రామానికి చెందిన కర్క రమణారెడ్డి నుండి ఎస్వీసి సంస్థ కొనుగోలు చేసిందని అన్నారు. అట్టి భూమిని రిజిస్టేషన్ కోసం రైతు కర్క రమణారెడ్డిని కోరగా ఆదనపు డబ్బులు కావాలని కంపెనీ యాజమాన్యాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, గతంలో ఆదనపు నగదును ఇచ్చినా మరిన్ని డబ్బులు కావాలని కోరగా కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. స్పందించిన కోర్టు 2021 సెప్టెంబర్ 8న ఎస్వీసి సంస్థకు రైతు రిజిస్టేషన్ చేయాలని జడ్జిమెంట్ ఇచ్చినా ఇప్పటి వరకు భూమి రిజిస్టేషన్ చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కావున కోర్టు జడ్జిమెంట్‌ను దిక్కరిస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని కోరారు.

# టికెట్ల కేటాయింపులలో మాదిగలకు అన్యాయం

**- కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కేసారపు సురేందర్**

*మల్హర్ రావు, మార్చి 24, ప్రభాతవార్త*

రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ రిజర్వేషన్ కల్పించబడిన పార్లమెంట్ నియోజకవర్గాలో విస్మరించి కేవలం 30 శాతం జనాభా ఉన్న మాలలకు అధిక సీట్లు కేటాయించడంతో మాదిగ జాతికి తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కేసరపు సురేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పెద్దపల్లి నియోజకవర్గానికి కేటాయించిన టికెట్ విషయంలో కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచించి ఎస్సీ మాదిగల కు టికెట్ కేటాయించాలని కోరారు. అదేవిధంగా పెద్దపల్లి స్థానం ఒకే కుటుంబానికి, వారసత్వ రాజకీయాలకు అడ్డాగా మారిందని అలా కాకుండా పార్టీ అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న పార్టీ కోసం కష్టపడి పనిచేసే నిజమైన కార్యకర్తకు టికెట్ కేటాయించాలని తద్వారా వారసత్వ రాజకీయాలకు చరమగీతం పాడాలని ఆయన అన్నారు.



# భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత ముందుకెళ్లాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మార్చి24,ప్రభాతవార్త

భగత్‌సింగ్ స్ఫూర్తితో నేటి యువత ముందుకెళ్లాలని ఆయా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా పిడిఎస్‌యు, పివైఎల్, ఏఐకేఎంఎస్, ఐఎఫ్‌టియుల ఆధ్వర్యంలో శనివారం రాత్రి కోర్టు సెంటర్ నుండి భగత్‌సింగ్ విగ్రహం వరకు కాగడాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయకులు హెచ్.లింగన్న, ఎస్.కె బాబన్న, సామ పాపయ్యలు మాట్లాడుతూ హిందూ మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా యువత తిరుగుబాటుకు సిద్ధం కవాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్య




ఉద్యమంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న రైతాంగ వ్యతిరేక పోరాలను తీవ్రంగా ఖండించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు పర్వత కోటేష్, నాయకులు లక్ష్మయ్య, తెలబోయిన కృష్ణ, గువ్వ శ్రీను, జంపాల జగన్, జంపాల ఉపేందర్, అల్లి ఏకాంబరం, కందుకూరి శ్రీను, వేణు, కళ్యాణ్, కల్పన, అనిత, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల



## రమణీయంగా శివపార్వతుల కళ్యాణం

మరిపెడ,మార్చి24,ప్రభాతవార్త



మండలంలోని ఉల్లెపల్లి శివారు భూక్యతండా పరిధిలో మల్లికార్జునస్వామి ఆలయంలో ఆదివారం శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా లేనివిధంగా మాఘశుద్ధపూర్ణిమ హోలి పర్వదినం సందర్భంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించడం విశేషం. వేకువజామునే ఆలయ ధర్మకర్త రామడుగు అచ్యుతరావు దంపతులు శివునికి పంచామృతాలతో అభిషేకించి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం శివపార్వతుల కళ్యాణం నిర్వహించగా గ్రామస్థులు, భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా సకల సదుపాయాలు కల్పించారు.

## వెంకన్నపై దాడి హేయమైన చర్య

కేసముద్రం రూరల్,మార్చి24,ప్రభాతవార్త



మండలంలోని మహమూద్ పట్నంకు చెందిన దళితుడైన పెరుమాళ్ల వెంకన్నపై కోరుకొండపల్లి గ్రామానికి చెందిన కర్ర రాంరెడ్డి దాడికి పాల్పడడం హేయమైన చర్య అని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు వల్లందాస్ రవి డిమాండ్ చేశారు. శనివారం గాయాల పాలైన వెంకన్నను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృద్ధుడు అని కూడా చూడకుండా వెంకన్నపై కర్రతో విచక్షణ రహితంగా దాడికి పాల్పడిన రాంరెడ్డిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల సంఘం ఆధ్వర్యంలో న్యాయపోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి నాగేల్లి శ్రీను, పట్టణ అధ్యక్షుడు జల్లంపెల్లి శ్రీను, ఉపాధ్యక్షుడు గద్దల యాకస్వామి, సలహాదారు తుంపిల్ల వెంకన్న, పొలేపాక రాజు, యాకుబ్, మల్లేష్, ఇస్సంపెల్లి విజేందర్, రామోజి తదితరులు పాల్గొన్నారు.

## మెపా సోషల్ మీడియా ఇంచార్జిగా మహేందర్ ముదిరాజ్

నల్లబెల్లి, మార్చి 24, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర మెపా సోషల్‌మీడియా ఇంచార్జిగా మండలంలోని మేడపల్లి గ్రామానికి చెందిన సంకెండ్ల మహేందర్ ముదిరాజ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పులిదేవేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవని కుమార్‌ముదిరాజ్ ఓ ప్రకటణలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ ముదిరాజ్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో సోషల్‌మీడియా ఇంచార్జిగా నియమించడానికి సహకరించిన ముదిరాజ్ మిత్రులందరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ముదిరాజ్‌ల జాతి అభ్యున్నతి కోసం ఎల్లవేళలా కృషి చేయడంతో పాటు మెపా అభివృద్ధికి తాను భాగస్వామ్యం వహిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు డా.జగన్మోహన్‌ముదిరాజ్‌తో పాటు అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




## గిరిజనుల కొంగు బంగారం కొమ్మాల

### -సోమవారం నుంచి జాతర

దుగ్గొండి, మార్చి 24, ప్రభాతవార్త



గిరిజనుల ఆరాధ్యదైవమైన కొమ్మాల నర్సింహస్వామి జాతర సోమవారం నుంచి ప్రారంభం కావడంతో నర్సంపేట డివిజన్‌లోని పలు గ్రామాల గిరిజన తండావాసులు నర్సింహస్వామికి గిరిజన భక్తులకు ఆరాధ్యదైవమై విలసిల్లుతున్న జిల్లా దేవస్థానాలలో ఒకటైన కొమ్మాల నర్సింహస్వామి జన్మస్థలం మండలంలోని తిమ్మంపేట అని పూర్వికులు చెబుతారు. ఈ గ్రామం నడిబొడ్డును పురాతనమైన ఒక బురుజు ఉంది. దాని పక్కనే రాతి విగ్రహ రూపంలో ఉన్న విగ్రహ ప్రతిష్టాపన జరిగింది. ఈ విగ్రహాన్ని దైవంగా భావించిన తిమ్మంపేట వాసులు గుడికట్టించారు. దీంతో చుట్టుపక్కల గ్రామాల వారు ప్రతి సంవత్సరం హోలి పర్మదినాన్ని పురస్కరించుకొని పూజలు నిర్వహించేవారు. రజక వృత్తి దారులు ఇంటింటికి తిరిగి పోగు చేసిన బట్టల మూటలను గుడిముందు పెట్టేవారు ఇది గమనించిన నర్సింహస్వామి తనకు అపవిత్రత కలుగుతుందని బంగపడి ఇక్కడి నుంచి మూడు అడుగుల్లో కొమ్మాల గుట్టపైకి వెళిశాడన్నారు. తిమ్మంపేట శివారులో గల మూలబండపై ఒక్క అడుగు, రేకంపల్లి గ్రామ సమీపంలోని దొంగచింత చెట్టు వద్ద మరొక అడుగు వేసి మూడో అడుగును కొమ్మాల గ్రామంలో మూడో అడుగును మరో అడుగును కొమ్మాల రాతికొండపై వెసి వెళిశాడని పూర్వికులు చెబుతారు. జాతరకు తిమ్మంపేట గ్రామస్తులతో పాటు శివారులో గల నారాయణతండా గిరిజనులు ప్రభబండ్లతో వచ్చి మొదట నర్సింహస్వామి గుడిచుట్టు కొమ్మాల నర్సింహస్వామి గోవిందా అంటూ మూడు సార్లు ప్రదిక్షణలు చేసి కొమ్మాలకు బయలుదేరుతారు. ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాలలో భాగంగా గుడిపక్కన బురుజు వద్ద గొర్రె పోతును బలిఇచ్చి ఆలయం ముందు జమ్మిచెట్టుపెట్టి పూజ చేస్తారు. ఇలా తిమ్మంపేటలో వెలిసి కొమ్మాల గుట్టపై వెలసిన నర్సింహస్వామికి మొదట తిమ్మంపేటలో మొక్కులు తీర్చుకుంటారు.

## హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

ఆత్మకూరు,మార్చి,ప్రభాతవార్త

ప్రజలు హోలి పండుగను ప్రశాతంగా జరుపుకోవాలని ఆత్మకూరు సిఐ క్రాంతికూమార్, కోరారు, అదివారం సిఐ మాట్లాడుతూ నేడు జరుపుకోనున్న హోలి పండుగను ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలన్నారు. చిన్నపెద్ద తేడా లేకుండా అందరు కలిసి జరుపుకునే పండుగను జాగ్రతలు పాటిస్తు జరుపుకోవాలని సూచించారు.



## ఘనంగా శ్రీవారి కళ్యాణమహోత్సవం

మహబూబాబాద్,మార్చి24,ప్రభాతవార్త



మున్సిపాలిటి పరిధిలోని అనంతాద్రి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు శ్రీవారి కళ్యాణాన్ని పండితులు సౌమిత్రి హేమంత్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 9గంటలకు నిత్యహవనం, లక్ష్మినారాయణ ఇష్టి, నిత్య పూర్ణాహుతి, బలిహారణ నిర్వహించారు. శ్రీనివాసుని కళ్యాణం అనంతరం నివేదన, వేదవిన్నపం నిర్వహించారు. సాయంత్రం 6గంటలకు శ్రీవిష్ణుసహస్రనామ స్తోత్రపారాయణం, చతుస్థానార్చన, నిత్యహవనం, నిత్య పూర్ణాహుతి, శేషవాహనంపై తెప్పోత్సవం నిర్వహించారు. రాత్రి సమయంలో నివేదన, బలిహారణ, వేదవిన్నపం నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కళ్యాణ ఉత్సవంలో ఆలయ ట్రస్టి నూకల రామచంద్రారెడ్డి దంపతులు, నాయిని ప్రభాకర్‌రెడ్డి దంపతులు, ఆలయ ప్రధాన అర్చకులు గోడవర్తి చక్రధరా చార్యులు, శ్రావణ్‌కుమారాచార్యులు, విజయ్‌కుమారా చార్యులు, ఋత్విక్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువత భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

కురవి,మార్చి24,ప్రభాతవార్త



నేటి యువత భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. భగత్‌సిగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతులను పురస్కరించుకొని మండలంలోని పెద్దతండాలో కాగడాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి తమ విలువైన ప్రాణాలను దేశం కోసం త్యాగం చేసిన మహనీయులని కొనియాడారు. వారి ఉద్యత స్ఫూర్తితో నేటి యువత పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగుల సమస్యలు పరిష్కరిచడంలో విఫలమయ్యారన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక నేటి యువత పెడదారి పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, ప్రశాంత్, ప్రసాద్, వినయ్, చంటి, సిద్దు, భాను, ప్రకాష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులను నల్ల గొర్రెలుగా పోల్చుతూ విమర్శించడం సిగ్గుచేటు

## -డీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కొండగడుపుల ఎల్లయ్య

తుంగతుర్తి, మార్చి 24 ప్రభాతవార్త:

సూర్యాపేట జిల్లా ఐఎంఏ నాయకులు జర్నలిస్టులను నల్ల గొర్రెలుగా పోల్చుతూ అవమానించడం సిగ్గుచేటని బేషరత్తుగా క్షమాపణ చెప్పాలని డీజేఎఫ్ రాష్ట్ర కార ్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కొండగడుపుల ఎల్లయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ స్వచ ్ఛందంగా పనిచేస్తున్న జర్నలిస్టులను కావాలనే అక్కస్సుతో ఐఎంఏ నాయకులు, జర్నలిస్టులను నల్ల గొర్రెలుగా సంభోదిస్తూ మాట్లాడడం సిగ్గుచేటని తక్షణమే బేషరత్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఏరియా దావాఖానాలో ఎంతో మంది పేద ప్రజలు అకారణంగా యాక్సిడెంట్లు మృత్యువాత పడుతున్న తరుణంలో వారి శవాలపై కూడా నేడు డబ్బులు అడుక్కునే దీన స్థితికి చేరికి, అహాకారంతో జర్నలిస్టులపై దురుసుగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే జిల్లా ఐఎంఏ నాయకులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిచో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ ్చరించారు. ఈ సమావేశంలో డీజేఎష్ గౌరవ అధ్యక్షులు పోలేపాక రామచంద్రం, మండల అధ్యక్షుడు గుండగాని రాము, ప్రధాన కార్యదర్శి కొండగడుపుల లక్ష్మణ్, కోశాధికారి ఇరుగు సైదులు, ఎండీ మజీద్, ఆకారపు ఎల్లయ్య, అండం సైదులు, దస్తగిరి, క్రాంతి, శ్రీకాంత్, సురేష్, తడకమళ్ల రమేష్, బొమ్మరబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక నిలయం దేవాలయం

## -మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మాడ్గులపల్లి ప్రభాతవార్త:

దైవచింతనకు ఆధ్యాతిక నిలయం దేవాలయం అని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మాడ్గులపల్లి మండలం బొమ్మకల్లు గ్రామపంచాయతీ పరిధిలోని గణపతివారిగూడెం ఆవాసంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దైవదర్శనం అనంతరం విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు



మహమ్మద్ మోసిన్ అలీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, తాజా మాజీ సర్పంచన మారుతి వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతవాతావరణంలో హోలీ నిర్వహించుకోవాలి

## ఎస్ఐ దాచేపల్లి విజయ్‌కుమార్



వేములపల్లి ప్రభాతవార్త:

హోలీ పండుగను వేములపల్లి మండల ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని వేములపల్లి ఎస్ఐ దాచేపల్లి విజయ్‌కుమార్ అన్నారు. ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోని యువత ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు. హోలీ సందర్భంగా సంప్రదాయ రంగులు మాత్రమే ఉపయోగించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని, తమ పరివర్తనతో ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా హోలీ ఉత్సవం జరుపుకోవాలన్నారు. మండలంలోని వర్గాల ప్రజలు కలిసిమెలిసి స్నేహాభావంతో ప్రశాంత వాతావరణంలో సంతోషంగా పండుగను జరుపుకోవాలన్నారు. యువత స్నానము చేసేందుకు చెరువులు, కుంటలు, లోతైన నీటి ప్రవాహం ఉన్నటువంటి ప్రాంతాలకు వెళ్లి ప్రమాదాలను కొన్నితెచ్చుకోవద్దని ఆయన సూచించారు. ప్రార్ధనామందిరాల వద్ద రంగులు చల్లవద్దని, పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, ఘర్షణ వాతావరణం సృష్టించిన, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన చట్టపరమైన చర్యలు తీసుకోని కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికను గమనిస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు శ్రీరామరక్ష

## -బూర నర్సయ్య గౌడ్

శాలిగౌరారం ప్రభాతవార్త:



ప్రధాని మోడీ బిజెపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పలు సంక్షేమ పథకాలు ప్రజలకు శ్రీరామరక్షగా వర్ధిల్లుతున్నాయని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. ఆదివారం బూర నర్సయ్య గౌడ్ తన విజయాన్ని కాంక్షిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. మోడీ 10 ఏళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు, ప్రాంతాలకు ఎంతో న్యాయం జరిగిందన్నారు. రేపటి ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య, శాలిగౌరారం మండల బీజేపీ అధ్యక్షులు జమ్ము రరమేష్, నాయకులు ఎస్‌కే.సయ్యద్, చాడ శ్యాం సుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమనగల్లు అంగన్వాడీ కేంద్రంలో పోషణపక్షం

వేములపల్లి ప్రభాతవార్త:

ఐసీడీఎస్ దామరచర్ల ప్రాజెక్టు వేములపల్లి సెక్టార్ అమనగల్లు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఆదివారం పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ సునీత మాట్లాడుతూ.. గర్భిణీగా నమోదైన రోజునుండి బిడ్డకి 24 నెలలు వచ్చే వరకు రోజులను 1000 డేస్ అంటారని, 1000 డేస్‌లో తీసుకోవాల్సిన పోషక ఆహారం ఆరోగ్య నియమాలపై అవగాహన కల్పించారు. మనం తీసుకొనే రోజు వారి ఆహారంలో సరైన పోషకాలు లేక పోవడంతో పిల్లలు స్త్రీలు రక్తహీనతతో బాధపడుతున్నారన్నారు. ప్రతి ఇంట్లో చిరుధాన్యాలతో వండిన ఆహారం తప్పక తీసుకోవాలన్నారు. సజ్జలు, కొర్రలు, రాగులు, సామల, పరిగెలు, జొన్నలు, అరికెలు, ఆకుకూరలు, మునగాకు, కర్వేపాకు, పాలకూర, తోటకూర తదితర ఆకు కూరలు ఆరోగ్యానికి మేలు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, చిన్న పిల్లల తల్లులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.



# క్రీస్తు చూపిన సన్మార్గంలో నడవాలి

## -పాస్టర్ రెవ డాక్టర్ స్పర్జన్ కుమార్

వేములపల్లి ప్రభాతవార్త:

ప్రపంచ మానవాళి పాప పరిహారార్ధము నిమిత్తము సిలువలో తన ప్రాణాలను అర్పించిన ఏసుక్రీస్తు చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సెంటినీర బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ రెవ డాక్టర్ స్పర్జన్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సెంటినరీ బాప్టిస్ట్ ఆధ్వర్యంలో చిన్నారులతోపాటు మహిళలు, సంఘ పెద్దలు కలిసి క్రీస్తు బోధనలు తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

తిరుమలగిరి, మార్చి 24, ప్రభాతవార్త:-



తిరుమలగిరి మండల వెలిశాల నివాసి చెరుకు సుధాకర్ ఇటీవల అకాల మరణం చెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ఏపూరి ఫౌండేషన్ చైర్మన్ బహుజన యుద్ధ నౌక డా॥ ఏపూరి సోమన్న ఆ కుటుంబానికి 10 వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఏపూరి పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నరసింహా కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం



తిరుమలగిరి, మార్చి 24, ప్రభాతవార్త:-

తిరుమలగిరి మండలంలోని మున్సిపాలిటి పరిధిలో మలిపురం గ్రామంలో ఇటీవల పి.నరసింహా ఆత్మహత్య చేసుకొని మరణించడం జరగినది. నరసింహా కుటుంబానికి జెడ్‌పిఎచ్ఎస్ తిరుమలగిరి 2006-2007 పదవ తరగతి పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ అమౌంట్ కలెక్ట్ చేసి మృతుడి భార్య మరియు కుమారుడికి 59,000/- రూపాయలను ఇవ్వడం జరిగింది. పూర్వ విద్యార్థులు తెలిపిన ప్రకారం ఇదే కాకుండా మా క్లాస్‌మేట్స్ ఐన ఏఒక్కరికైన ఆపద జరిగిన మీ ముందుటామని ఇలాంటి సమస్యలు ఏదైనా తమ దృష్టికి నేరుగా తీసుకురావాలని వారన్నారు.

# యువత స్వశక్తితో ఎదగాలి

## పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్‌రెడ్డి

కొండమల్లేపల్లి, మార్చి 24 ప్రభాతవార్త:

యువత తమ స్వశక్తితో ఎదగాలని పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్‌రెడ్డి అన్నారు. ప్రతి ఒక ్కరు ప్రభుత్వ ఉద్యోగాల కోసం పాకులాడగి సమయం, డబ్బు వృధా చేసుకోకుండా చిన్నచిన్న కంపెనీలు, సొంత వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని ఉన్నతంగా ఎదగాలని, 10మందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరాలని ఆయన అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలో హైదరాబాద్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన నరేష్ వాహన సర్వీసింగ్ సెంటర్‌ను ప్రారంభించి మాట్లాడారు. హైడ్రాలిక్ సిస్టంతో పాటు నూతన సదుపాయాలు కల్పించి వాహన సర్వీసింగ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి శంకర్, ఏరుకొండ రాము, ఊట్కూరి వేమన్‌రెడ్డి, బూడిద వెంకటయ్య, మురళి, శివ,, బూడిద మల్లేష్, నరేందర్, గిరి, బొడ్డుపల్లి నరేష్, పిల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చొరవతో పనులు వేగవంతం

## -యూత్ కాంగ్రెస్ రాజాపేట మండలం అధ్యక్షులు ఇంజ నరేష్

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండం కాల్వపల్లి పొట్టిమర్రి వాగుపై రూ.4కోట్ల 80 లక్షల వ్యయంతో హై లెవెల్ బ్రిడ్జిను పనులను ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చొరవతో వేగంగా సాగడం పట్ల రాజాపేట మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం జరిగే పనులను పరిశీలించారు. రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్, ఓబీసీ మండల అధ్యక్షుడు బోంతు సుధాకర్, మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, కళ్లెం పాండు కాల్వపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్, గౌర బక్కయ్య, ఇంజ శ్రీరాములు, చేర్యాల నాగయ్య, కళ్లెం గణేష్, కళ్ళెం యాదగిరి, బింగి రమేషన, చేర్యాల లక్ష్మయ్య,



ఇంజ దాస్, పెంట దామోదర్, పెంట సిద్ధులు, ఇంజ ఎల్లయ్య, ఇంజ మహేష్, బళ్ల శ్రీకాంతన, కలకుంట్ల సంపత్, ఎంపీటీసీ బోద్దుల మౌనిక నాగేష్, బాలరాజు గౌడ్, గుంటీ శ్రీనివాస్, కాల్వపల్లి గ్రామ ప్రజలు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించిన వారిలో ఉన్నారు.

# కామ్రేడ్ రంగన్న ఆలియాస్ దేవన్నకు ఘన నివాళ్లు

ఆలేరు ప్రభాతవార్త:

కామ్రేడ్ రంగన్న ఆలియాస్ దేవన్న(మొరిగాడి మైసన్న గౌడ్) 12వ వర్ధంతి వేడుకలు సిపిఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ ఆధ్వర్యంలో బీఆర్సీ ఎస్, ఇఫ్టూ(శ్రామిక స్పందన), ఐపీఓఎల్, ఐపీఓడబ్ల్యూ, ఐఏసీఎఫ్ సంఘాలకు చెందిన నేతలు, ఇక మీదట నవంబర్ మాసంలో జరిగే అమరవీరుల సంస్మరణ సభలో భాగంగా మైసన్న గౌడ్, భారత విప్లవోద్యమ గోదావరి లోయ ప్రతిఘటన సీపీఐ(ఎంఎల్) సీనియర్ నేత, ఎఐఎఫ్టియు జాతీయ విప్లవ కార్మికోద్యమ నేత కామ్రేడ్ రంగన్న ఆలియాస్ దేవన్నగా పిలువబడే మొరిగాడి మైసన్న గౌడ్ 12వ వర్ధంతి సభను సిపిఐ(ఎంఎల్) సిపి యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలో గల టీఎన్జీఓ భవనంలో భారత ప్రగతిశీల యువజన సంఘం నాయకులు యాదగిరి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా మాజీ సర్పంచ్ మోహన్‌రావు, టీఎన్జీవో భవన్ సలీం, మైన్న కుమారుడు ఎం.మహేష్ గౌడ్, వక్తలుగా ఉమ్మడి నల్గొండ జిల్లా ఇఫ్టూ అధ్యక్షులు శీలం స్వామి, భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు, కార్యవర్గ సభ్యులు బొమ్మకంటి సిద్ధిరాజు, జిల్లా నాయకులు టి.శ్రీశైలం, ఐఎఫ్టియు(శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, భారత ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి పెర్క సునీత, జిల్లా నాయకులు పద్మ, భారత అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి జీవన్ తదితరులు పాల్గొని



ప్రసంగించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా, ఆలేరు గ్రామంలో నిరుపేద గౌడ కుటుంబంలో జన్మించిన ఎం.మైసన్న, ఆలేరులోనే విద్యాబ్యాసం చేశారని గుర్తు చేశారు. ఆలేరులోనే హిందీ ఉపాధ్యాయుడిగా ఉద్యోం చేసినప్పటికీ, విప్లవ కార్మికోద్యమ అవసరాల రిత్యా టీచర్ వృత్తికి రాజీనామా చేసి, పూర్తికాలం వృత్తి విప్లవ కారుడిగా మారిన చరిత్రను వివరించారు. సభ ప్రారంభంలో సంతాప సూచికంగా రెండు నిముషాలు మౌనం పాటించి, మసన్నకు ఘనమైన నివాళులు అర్పించారు. సభలో భారత అరుణోదయ కళాకారులు ఆలపించిన విప్లవ గేయాలు సభికులను ఆకట్టుకున్నాయి. సభ అనంతరం ఇకమీదట ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో జరిగే అమరవీరుల సంస్మరణ సభలలో భాగంగానే కామ్రేడ్ మైసన్న గౌడ్ వర్ధంతి సభ ఉంటుందని తీర్మానించారు.

# బీఆర్ఎస్ లోకసభ అభ్యర్ధి మల్లేష్‌ని అధిక మెజార్టీతో గెలిపించాలి

## -బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

లోకసభ ఎన్నికల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధిగా ఉద్యమ నాయకుడు, బీసీ బిడ్డ, క్యామా మల్లేష్‌కి అవకాశం ఇచ్చిన కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలియజేసిన ఆత్మకూర్ బీఆర్ఎస్ మండల నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని, అదేవిధంగా ఉద్యమ నాయకుడు అయిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి క్యామ మల్లేష్‌ని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రటరీ జనరల్ పంజాల వెంకన్న గౌడ్, మాజీ రైతుబంధు మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, మాజీ రైతుబంధు జిల్లా డైరెక్టర్ కోరే బిక్షపతి, మాజీ మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం



దశరధ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బూడిది శేఖర్ గౌడ్, ఆత్మకూరు గ్రామ శాఖ అధ్యక్షులు కోరే వెంకన్న, మండల సీనియర్ నాయకులు సోలిపురం ఉపేందర్ రెడ్డి, సోలిపురం రామ్‌రెడ్డి, కోరే బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# గోకారంలో యోగ శిక్షణా తరగతులు

వలిగొండ ప్రభాతవార్త:

ఆదివారం ఉదయం 5 గంటలకు గోకారం జెడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో యోగ శిక్షణ తరగతులు యోగ మాస్టర్ పాలకూర్ల పాండు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ.. ప్రతి మనిషి నిత్య జీవితంలో యోగ-వ్యాయమం ఎంతో అవసరం అని అన్నారు. ఈ యోగ చేయడం వల్ల షుగర్, బీపి. రాదని, వచ్చన వాళ్లకు తగుతాదని అన్నారు. సమాజంలో ఆడ, మగ, చిన్న, పెద్ద అని తేడా లేకుండా అనారోగ్యంకు గురైతున్నారు అని అన్నారు. యోగ చేయడం వల్ల ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో గోకారం సర్పంచ్ తూర్కపల్లి మాధవి సురేందర్, చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చేన్నగోని అంజయ్య, లింగోటం ఉపసర్పంచ్ గంగాధర్ పాపయ్య, గోకారం అయ్యప్ప గురుస్వామి, చేరక దానయ్య, యోగ టీచర్ రాదారపు మల్లేశం, గోకారం విద్యాకమిటీ చైర్మన్ చేరక తీర్పతమ్మ, మాదగోని వసంత, విరమళ్ళ భాసయ్య, గ్రామ పెద్దలు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభలతో ప్రారంభమైన గంగదేవర జాతర

గోగువారిగూడెం(మిర్యాలగూడ),మార్చి 24 ప్రభాతవార్త

యాదవుల అరాధ్యదైవమైన గంగమ్మదేవర జాతర అదివారం రాత్రి మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామంలో వైభవంగా ప్రారంభమైంది. అదివారం జాతర ప్రారంభం సందర్భంగా యాదవులు రంగురంగుల ప్రభలు, ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లు అలకరించి గంపలతో జాతరను ప్రారంభించారు.

# బీజేవైఎం అధ్యక్షులుగా మార్క శివకుమార్ యాదవ్

రాజాపేట ప్రభాతవార్త:





భారతీయు యువ మోర్చా రాజాపేట మండల అధ్యక్షులుగా మార్క శివ యాదవ్ నియమితులయ్యారు. ఆదివారం రాజాపేట మండల శాఖ ఆధ్వర్యంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షులు దాచేపల్లి రాజు ప్రకటించారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా ఐరేణి శ్రీధర్, కొల శ్రీను, ఉప్పరి కిరణ్, ప్రధాన కార్యదర్శులుగా కోయ మధు, వేట్టం శ్రీకాంత్‌ని నియమించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, మేకల రమేష్, రాజాపేట మండల బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్ధేశ్వర్, కరుణాకర్, మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రధాన కార్యదర్శికి జర్నలిస్టుల ఫోరం సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం బీజేపీ ప్రధాన కార్యదర్శిగా నాల్గవసారి ఎంపికైన గవ్వల సిద్ధేశ్వర్‌ను సత్కరించి అభినందించారు. సందర్భంగా చేనేత శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం గౌరవాధ్యక్షులు పెంట రమేష్, అధ్యక్షులు ఉప్పల రమేష్, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల నర్సింలు, కార్యదర్శి భూపతి శ్రీనివాస్, కోశాధికారి కనకుంట్ల శేఖర్, ఉపాధ్యక్షులు తిప్పారం కనకయ్యర సంయుక్త కార్యదర్శి చిన్నం బాలరాజు, ప్రెస్ ఫోటోగ్రాఫర్ బిర్రు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ ఆర్ధిక సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంలోని జాల గ్రామానికి చెందిన కేశపురం లత అనారోగ్యంతో మృతి చెందిందగా ఆదివారం ఈ విషయం తెలుసుకున్న జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ సభ్యులు మృతురాలి కుటుంబానికి రూ.20వేలు ఆర్ధిక సాయం అందజేశారు. జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ ద్వారా పేదింటికి సాయం అందించిన ఫౌండేషన్ సభ్యులను గ్రామస్తులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ ద్వారా ఆపదలో ఉన్న పేదలకు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మన్నే మల్లయ్య, మిషన్ భగీరథ మన్నె కిష్టయ్య, రాష్ట్ర మాల మహానాడు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అలర్ట్

**- తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీష్‌ఘడ్ సరిహద్దు జిల్లాల పోలీసులతో సమావేశం**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మహారాష్ట్ర, తెలంగాణ, ఛత్తీష్‌ఘడ్ పోలీసులు మూడు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల అధికారులతో మహారాష్ట్రలోని గడ్చిరోలి ఎస్పీ క్యాంపు ఆఫీస్ లో ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అంకిత్ గోయల్, గడ్చిరోలి, సిపి రామగుండం, ఐజి, ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా మావోయిస్టుల కదలికలు, సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి, ముఖ్యంగా మావోయి స్టుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచి సంబంధిత సమాచారాన్ని పరస్పరం చేరవేర్చుకోవాలని నిర్ణయించారు. ఫలితంగా మావోయిస్టులను కట్టడి చేయడం సులభతరమవుతుందని ఎన్నిలకను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించవచ్చని సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు ఇవ్వడం జరిగింది. మొదట గా రామగుండం పోలీస్ కమీషనర్, భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే, ఆసిఫాబాద్ ఎస్పీ, మంచిర్యాల డీసీపీ రామగుండం నుండి హెలికాప్టర్ ద్వారా గడ్చిరోలికి వెళ్లి సమావేశం కి హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో అధికారులు మాట్లాడుతూ.. మూడు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలు సజావుగా సాగేలా కృషిచేయాలన్నారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు, మూడు రాష్ట్రాల పోలీసులు పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయం చేసుకొంటూ సాఫీగా ఎన్నికలు సాగేలా చూడాలని అన్నారు. తెలంగాణ తో పాటు ఇతర రాష్ట్రాలతో సరిహద్దులో వున్న సమస్యాత్మకమైన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎన్‌బిడబ్ల్యూ వారెంట్స్‌ల విషయంలో మూడు రాష్ట్రాల పోలీసులు ఒకరి కొకరు సహకరించుకోవాలని, సరిహద్దుల వద్ద భద్రతా చర్యలు పటిష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు. నేరాల కట్టడి, కేసుల విషయంలో ఒకరికొకరు సహకరించుకుందామని కోరారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై ఇరు రాష్ట్రాల అధికారులు చర్చించారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా పూర్తయేలా తీసుకోవాల్సిన ఏర్పాట్లపై సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో సీపీ రామగుండం ఎం.శ్రీనివాస్, శ్రీ అంకిత్ గోయల్, ఇన్స్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, గడ్చిరోలి, జగదీష్ ఎన్. మీనా, డివై. ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సిఆర్‌పిఎఫ్, గడ్చిరోలి, నీలోత్పల్, గడ్చిరోలి, కిరణ్ ఖరే ఎస్పీ భూపాలపల్లి, నిఖిల్‌పింగళే, ఎస్పీ గోండియా, కె. సురేష్ కుమార్, ఎస్పీ ఆసిఫాబాద్, అశోక్ కుమార్, డీసీపీ మంచిర్యాల, కుమార్ చింత, ఏడీ ఎస్పీ, గడ్చిరోలి(అడ్మిన్) యతీష్ దేశ్‌ముఖ్, అదనపు ఎస్పీ, గడ్చిరోలి(ఆపరేషన్స్), ఎం. రమేష్ అదనపు ఎస్పీ, అబె, వైభవ్ బంకర్, అదనపు ఎస్పీ బీజాపుర్(ఆపరేషన్స్), సందీప్ కుమార్ పటేల్, ఎస్పీ, భానుప్రతాపుర్(కంకేర్), రాబిన్సన్ గురియా, నారాయణపూర్, తాజేశ్వర్ దివాన్, మొహల్లా-మన్పూర్, అజీత్ ఓగ్రే, రాజ్‌నంద్‌గావ్, సుజాస్ షిండే, ధనోరా, విశాల్ నాగర్గోజే, గడ్చిరోలి, రవీంద్ర భోసలే, కుర్ఖెడ, సూరజ్ జగ్తాప్, గడ్చిరోలి, జగదీష్ పాండే, పెంధారి, చైతన్య కదం, ఎటపల్లి, యోగేష్ రంజన్కర్, హెదారి, అజయ్ కోకాటే, అబేరి, అమ్మర్ మోహితే, భామ్రాగడ్, శశికాంత్ దుసుర్కర్, జిమలగట్ట, సందేశ్ నాయక్ సిరోంచ పాల్గొన్నారు.

# ఎన్నికలకు ముందు అరచేతిలో వైకుంఠం..!

మొదటి పేజీ తరువాయి :



ఓదార్చులేని ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఇతర మంత్రులకు రైతులను ఓదార్చే ఓపిక కూడా లేదని ఎద్దేవా చేశారు. మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రతిపక్ష నాయకుల ఇండ్లలోకి పోయి పార్టీలను తెచ్చుకనే సమయం ఉందికానీ రైతులను ఓదార్చే సమయం మాత్రం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని, వందరోజులు గడిచినా కూడా రైతుబంధు ఇవ్వని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎకరానికి రూ.25వేల నష్టపరిహారం రైతులకు చెల్లించాలని



డిమాండ్‌చేశారు. రైతులకు కరెంటు, మంచినీళ్లు ఇవ్వలేదని, రైతులకు 500బోనస్ ఇస్తా అని నమ్మబలికిన కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం రైతులకు బోనస్ ఇవ్వకుండా వారిని ఓట్లు అడిగే హక్కు ఈ ప్రభుత్వానికి లేదన్నారు. తక్షణం ముఖ్యమంత్రి, మంత్రులు వెళ్లి ఎండిపోయిన రైతుల పొలాల వద్ద పంటలను పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెరవాల్సింది కాంగ్రెస్‌పార్టీ గేట్లు కాదని, ప్రాజెక్టుల గేట్లు అని గుర్తుచేశారు. అనంతరం పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండలంలో వడ్డేకొత్తపల్లి గ్రామంలో పూర్వ చెన్నూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే



డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్‌రావు సంతాపసభ కార్యక్రమానికి వారు తరలివెళ్లారు.

# ఆరంభంలోనే భగభగలు

మొదటి పేజీ తరువాయి :

వేసవి కాలం ఆరంభంలోనే భానుడు ప్రజలపై తన ప్రతాపాన్ని చూపు తుండడంతో ప్రజలు బయటకు వెళ్లేందుకు జంకుతున్నారు. రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు,వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.మార్చి నెలలోనే ఎండ తీవ్రత ఈ విధంగా ఉంటే ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందు తున్నారు. ప్రతి నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ చౌరస్తా, వ్యాపార సముదాయాలు ఎండల తాకిడికి గిరాకీలు లేక వెలవెలబోతున్నాయి.ఉదయం 11 గంటల దాటిందంటే రోడ్లపైకి జనం రావడానికి భయపడుతున్నారు.పనుల నిమిత్తం బయటకు వెళ్లాల్సి వస్తే ఉదయం,సాయంత్రం వేళల్లోనే వెళ్తున్నారు. మధ్యాహ్న సమయంలో ప్రజలు,వాహనదారులు తిరగక పోవడంతో రోడ్లన్నీ బోసిపోతున్నాయి.ప్రధానంగా వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కూలీలు ఎండల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అలాగే, ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలు తగ జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.వేసవి కాలం తాపం నుంచి కాపాడు కోవడానికి ఎక్కువగా కొబ్బరిబొండాలు,నిమ్మకాయ పానీయాలు, లస్సీలు, పండ్ల రసాలు తాగి సేద తీర్చుకుంటున్నారు.

# హోలీ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి...

**- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**- మద్యం సేవించి వాహనాలను నడుపరాదు.**

**- చెరువుల్లో కుంటల్లో స్నానాలు చేయునప్పుడు జాగ్రత్తలు పాటించాలి..**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



జిల్లా ప్రజలు హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హోలీ పండుగను పురస్కరించుకొని జిల్లా ప్రజలకు పోలీసు శాఖ తరుపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించాలని సూచించారు ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం చేయడం నేరమని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు సురక్షితమైన సహజ రంగులను వాడి పండుగను నిర్వహించు కోవాలని, రసాయన రంగులను ఉపయోగించవద్దని పేర్కొన్నారు. వాహ నాలు నడిపే క్రమంలో అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ వంటివి మానుకోవాలని, తెలియని వారిపై రంగులు చల్లవద్దని ఎస్పి కిరణ్ ఖరే సూచించారు.

# ఎన్నికలు సజావుగా సాగడంలో మీడియా పాత్ర కీలకం

మహబూబాబాద్,మార్చి24,ప్రభాతవార్త




త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగడంలో మీడియా కీలకపాత్ర వహించాల్సి ఉంటు ందని అందుకు ప్రతి ఒక్క పాత్రి కేయులు సహరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు సమాచారం అందించడం కోసం వివిధ రాజకీయ పార్టీల ప్రచార అనుమతుల నిమిత్తం మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ, మీడియా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ వెంట అధనపు కలెక్టర్ డేవిడ్, ఫీల్డ్ పబ్లిసిటి ఆఫీసర్ సూరినేని శ్రీధర్, ఎంసిఎంసి నోడల్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, ఎంసిసి నోడల్ ఆఫీసర్ నర్మద పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీ పోలీస్ క్రికెట్ పోటీలు

**-క్రీడల ద్వారా సమిష్టితత్వం పెరుగుతుంది**

**-రాబోయే ఎన్నికల్లో సమర్ధవంతంగా పనిచేయాలి**

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

మహబూబాబాద్,మార్చి24,ప్రభాతవార్త



క్రీడల ద్వారా మానసి కోల్లాసంతో పాటు సమిష్టి తత్వం పెరుగుతుందని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. శనివారం మహబూ బాబాద్ సబ్ డివిజన్ పోలీస్ టీం- తొర్రూరు సబ్ డివి జన్‌తో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో మహబూబాబాద్ సబ్‌డివిజన్ 12 ఓవర్లకు 90పరుగులు చేయగా తొర్రూరు జట్టు 91పరుగులు సాదించి విజయం సాదించింది. ఈ సందర్భంగా గెలిచిన జట్టుకు ట్రోఫి అందజేసిన జిల్లా ఎస్పి మాట్లాడుతూ మానసిక, శారీరక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. పోలీస్ ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని తమ కర్తవ్యం నిర్వహణలో భాగంగా రేయింబవళ్లు పనిచేయాల్సి ఉంటుందన్నారు. నిత్యజీవితంలో ఇలాంటి క్రీడలను భాగంగా చేసుకుంటే మానసకింగా, దృఢంగా మారి రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తారన్నారు. రాబోయే ఎన్నికల్లో జిల్లా పోలీస్ యంత్రాంగం సమర్ధవంతంగా పనిచేయాలని కోరారు. ఈ క్రీడల్లో జిల్లా పోలీస్ విభాగం పాల్గొన్నారు.